RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 82 పేజీలు: 08 శనివారం 6 సెప్టెంబర్ 2025





# రేవంతన్న బతుకమ్మ కానుక

ప్రజా గొంతుక డెస్క్ పండుగ పూట ఆడబిడ్డల కళ్ళల్లో ఆనందం నింపే 'రేవంతన్న బతుకమ్మ కానుక' తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం శుక్రవారం ఎక్స్ వేదిక వెల్లడించింది. ఇందిరా మహిళా శక్తి చీరలు.. గౌరవం, సంతోషం, స్వాభిమానానికి ప్రతీక అని పేర్కొంది. ప్రతి మహిళకు రెండు నాణ్యమైన చీరలు, ఒక్కొక్కటి రూ. 800 విలువ గలవి అని తెలిపింది. సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల చీరల పంపిణీ చేయనున్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఆడబిడ్డల బతుకమ్మ వేడుకలకు కొత్త వెలుగు. 6000 మంది చేనేత కార్మికులకు ఉపాధి కల్పిస్తూ చేనేత రంగాన్ని ప్రజా ప్రభుత్వం కాపాడుతోందని తెలిపింది.

# తెలంగాణకు జర్మనీ కంపెనీ..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణను వైద్య రంగంలో మరింత అభివృద్ధి చెసేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకు జర్మనీకి చెందిన ప్రసిద్ధ వైద్య పరికరాల తయారీ సంస్థ బెబిగ్ మెడికల్ తెలంగాణలో తన యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం నిదర్శనమన్నారు.బెబిగ్ మెడికల్ సంస్థ ఛైర్మన్, సీఈఓ జార్జ్ చాన్ నేతృత్వంలోని బృందం.. సీఎం రేవంత్‌ను ఆయన జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ఈ భేటీలో సంస్థకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం రేవంత్ భరోసా ఇచ్చారు. తెలంగాణను అభివృద్ధిలో పరుగులు పెట్టించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.వైద్య పరికరాల ఉత్పత్తి యూనిట్‌ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని సీఎం స్పష్టం చేశారు. కంపెనీ యూనిట్ ఏర్పాటుకు అనువైన స్థలం, ఇతర అంశాలకు సంబంధించి అధ్యయనం చేసి నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెడికల్ ఈక్విప్‌మెంట్‌తో పాటు, క్యాన్సర్ చికిత్సకు ఉపయోగపడే రేడియేషన్ సెంటర్స్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారు ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులను కోరారు

# కాళేశ్వరంపై సీఎంది దుష్ప్రచారం

ప్రజా గొంతుక డెస్క్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో రూ.లక్ష కోట్లు వృథా అయ్యాయంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. కాళేశ్వరం వృథా అయితే మల్లన్నసాగర్ నుంచి మూసీకి నీళ్లు తీసుకెళ్తానని ఎలా అన్నారో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. పాలకుల ప్రతికూల ఆలోచన ధోరణితో రాష్ట్రాభివృద్ధికి నష్టం కలుగుతోందని వాపోయారు. యూకే పర్యటనలో ఉన్న హరీశ్‌రావు శుక్రవారం అక్కడ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఈ మేరకు మాట్లాడారు. కాళేశ్వరంతో రూ.లక్ష కోట్లు వృథా అంటున్న సీఎం.. మల్లన్నసాగర్ నుంచి మూసీకి నీళ్లు తీసుకెళ్తానని అన్నారని, ఇందుకోసం 7000 కోట్లతో టెండర్లు కూడా పిలిచారని హరీశ్ తెలిపారు.





# అక్షయ్ కుమార్ భారీ విరాళం

ప్రజా గొంతుక డెస్క్ పంజాబ్లో బాధితులను ఆదుకోవడానికి బాలీవుడ్ ప్రముఖ హీరో అక్షయ్ కుమార్ తన వంతుగా రూ. 5 కోట్ల విరాళం ప్రకటించారు.

# జోరుగా 'ఉప రాష్ట్రపతి' ప్రచారం

ప్రజా గొంతుక డెస్క్ ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక దగ్గర పడుతున్న నేపథ్యంలో అధికార, విపక్షాల తరపు అభ్యర్థులు తమ ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఈ నెల 9న జరిగే ఎన్నికల్లో ఎన్డీయే తరపున సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థిగా రిటైర్డ్ జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి బరిలో నిలిచారు. ఇద్దరు అభ్యర్థులూ అన్ని రాష్ట్రాలూ తిరుగుతూ ఆయా పార్టీల మద్దతు కోరుతున్నారు.



# భారత్, రష్యాలను కోల్పోయాం

ప్రజా గొంతుక డెస్క్ సోష ల్ మీడియా వేదికగా ట్రూత్‌లో ట్రంప్ ఈ దేశాల మైత్రిపై వ్యాఖ్యానిస్తూ, చీకటి చైనాకు భారతదేశం, రష్యాలను కోల్పోయినట్లు కన్పిస్తోందని వ్యంగ్యంగా పేర్కొన్నారు.మూడు దేశాలకు సంపన్న భవిష్యత్ సమకూరాలని కోరుకుంటునేనట్లు ట్రంప్ పేర్కొన్నారు.





# ఉప ఎన్నికలు ఖాయం..

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో రాబోయే ఆరు నెలల్లో ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం6 సెప్టెంబర్ 2025



## అదనంగా యూరియా అమ్మకపు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

మడుపల్లి గోపాలరావు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి. ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో 22 గ్రామ పంచాయతీల పరిధి కలిగి ఉండడం వల్ల రైతులకు సరిపడా యూరియా సప్లై కాకపోవడం వల్ల రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు మరియు నష్టపోతున్నారు అని మధిర సొసైటీ పరిధిలో అదనంగా 5 కేంద్రాలలో యూరియా అమ్మకం చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సొసైటీ సిబ్బందికి డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మధుర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ మధిర సొసైటీ పరిధిలో గల రాయపట్నం మడుపల్లి ఆత్కూరుసిరిపురంమల్లారం గ్రామాలలో సొసైటీ ఆధ్వర్యంలో యూరియా అమ్మకప్పు కేంద్రాలను వెంటనే ప్రారంభించి రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సొసైటీకి 10 టన్నుల యూరియాను అందిస్తుంది సొసైటీ పరిధిలో 22 గ్రామాలు ఉన్నప్పటికీ అదే యూరియా ఇస్తున్నారు సొసైటీ పరిధిలో రెండు గ్రామపంచాయతీలు ఉన్న అదే 10 టన్నుల యూరియాను ఇస్తున్నారు దీనివల్ల మండలంలోని రైతాంగం పెద్ద మొత్తంలో నష్టపోతున్నారు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల మధిర మండలానికి మరో 50 టన్నుల యూరియా వస్తుంది రైతుల అవసరాలు తీరుతాయి కాబట్టి మధిర రైతాంగానికి న్యాయం జరగాలంటే పైన పేర్కొన్న ఐదు గ్రామాలకు కచ్చితంగా సొసైటీ ఆధ్వర్యంలో యూరియా అమ్మకు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి. రైతులకు ఇంత పెద్ద మొత్తంలో నష్టం జరుగుతున్నప్పటికీ అధికారులు ప్రజాప్రతినిధులు ఏమీ తెలియని అమాయకుల పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం ఏమిటని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మధిర మండల కార్యదర్శి మంద సైదులు పాపినేని రామనర్సయ్య రాచబంటి రాము పడకంటి మురళి తేలప్రోలు రాధాకృష్ణ నాయుడు శ్రీరాములు అంకే శివయ్య మట్టం శ్రీనివాస్ అంకె సాయి మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.



## ఇంద్ర నగర్ లడ్డును వేలంలో దక్కించుకున్న జోగుపేట కుటుంబ సభ్యులు

కూకట్ పల్లి సెప్టెంబర్ 05 ( ప్రజా గొంతుక )కూకట్ పల్లి సర్కిల్ శంషిగూడ ఇంద్ర నగర్ కాలనీలో గురువారం శ్రీ వరసిద్ధి వినాయక వివేకానంద యూత్ ఇంద్ర నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొమ్మిది రోజుల గణేష్ నవరాత్రి వేడుకలలో విశేష పూజలు అందుకున్న శ్రీ వరసిద్ధి వినాయక లడ్డు వేలం పాటలో అక్షరాల మూడు లక్షల యాభై వేల రూపాయలకు ( 350000) జోగుపేట సత్యనారాయణ, జోగుపేట రాము, జోగుపేట జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులు లడ్డును పాటలో కైవసం చేసుకున్నారు.అనంతరం గణేష్ నిమజ్జనం శోభయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. గణేష్ నిమజ్జనం వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగళ హారతులతో అట పాటలతో చిన్నారుల నృత్యాలతో ఇంద్ర నగర్ కాలనీ లో బ్యాండ్ మేళా ల తో ఊరేగింపు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఇంద్ర నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, వివేకానంద యూత్ సభ్యులు, మహిళలు చిన్నారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పీజే జ్యువెలర్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కొంపల్లి సెప్టెంబర్ 05 ( ప్రజా గొంతుక కొంపల్లి జాతీయ రహదారిలో నూతనంగా ఏర్పాటుచేసిన "పీజే జ్యువెలర్స్" ను శుక్రవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆధునిక డిజైన్లతో అతివలతో పాటు అందరినీ ఆకట్టుకునేలా "పీజే జ్యువెలర్స్" మంచి పేరు సంపాదించాలని, దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చింతల దేవేందర్ రెడ్డి, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, డప్పు కిరణ్, నాయకులు, శ్యామ్, యాదగిరి, నిర్వాహకులు పద్మజ, పవన్ కుమార్, స్వప్న, నవీన్ కుమార్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా నారోజు కవిత.

సమాజానికి వెన్నుముక లాంటిది ఉపాధ్యాయ వృత్తి.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 05: మెదక్ జిల్లా. శివంపేట మండలం, దంతాన్ పల్లి గ్రామంలోని పాఠశాలలో నారోజు కవిత 2018 సంవత్సరం నుండి ఉపాధ్యాయురాలిగా పనిచేయడం జరుగుతుంది. విద్యార్థులకు విజయ అవగాహన పాఠ్యాంశ భావనల ఏర్పాటు కోసం, వినోద బోధన పద్ధతుల ద్వారా, అనగా ప్రతి పాఠ్యాంశమును కృత ద్వార బోధన పద్ధతి, డ్రామా మరియు పాత్రల ద్వారా చెప్పడం చాలా వరకు పాఠ్యాంశంలను ప్రాథమిక స్థాయి విద్యార్థుల ద్వారా వీడియోలు రూపొందించి యూట్యూబ్ లో పొందుపరచడం జరిగింది. కవిత ఎన్ ఏ కవిత ఎన్ 5738 చానల్లో దాదాపు రెండవ వీడియోలను రూపొందించడం జరిగింది. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా నేటి ఆధునిక సమాజంలో విద్యార్థులు సామాజిక మాధ్యమాల ద్వారా, ఆటపాటల రూపంగా, విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించడం. మట్టిని మాణిక్యాలుగా తయారు చేసినట్టుగా, విద్యార్థులకు ప్రతిభా వంతులుగా తీర్చిదిద్దేది గురువులేనని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పత్రికా ప్రకటనలో తెలిపిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు నారోజు కవిత తెలిపారు.



## ప్రజా సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామన్న ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 05 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు మహిళా నాయకురాలు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద ను కలిసి పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.



## ఏకదంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్ సెప్టెంబర్ 05 ( ప్రజా గొంతుక )వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల భాగంగా శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గాగిల్లాపూర్ తాండాలో బంజారా యూత్ అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ....ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనాలు జరుపుకోవాలని యువతకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొర్ర శంకర్ నాయక్, 27 వ వార్డు ప్రెసిడెంట్ కొర్ర అమర్ సింగ్ నాయక్, సీనియర్ నాయకులు భిక్షపతి నాయక్, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ, స్థానిక నాయకులు ప్రవీణ్ నాయక్, ప్రసాద్, యాదగిరి, విజయ్, మోహన్, నర్సింగ్, కుమార్, భాను, శంకర్, మహేందర్, వంశీ, జగదీష్, మరియు అసోసియేషన్ సభ్యుల, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతన్నలకు యూరియా కష్టాలు తీరేది ఎప్పుడో.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 05: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని సహకార ప్రాథమిక వ్యవసాయ సంఘం వద్ద యూరియా కోసం రైతన్నలు భారీ సంఖ్యలో బారులు తీరారు. యూరియా సరాపర చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతులు మండిపడ్డారు. అధికార పార్టీ నాయకులు రైతులు యూరియా కోసం గత 15 రోజులుగా ధర్నాలు, రాస్తారోకాలు చేస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం పై రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా సంక్షేమ పార్టీ అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ నాయకులు యూరియా కొరత తీర్చడంలో ఎందుకు చొరవ చూపలేకపోతున్నారు అని, యూరియా కోసం రైతన్నలు రోడ్డుపై బేటాయించి ధర్నాలు చేస్తూ ఉన్నారని తెలిసి ఏ ఒక్క అధికార పార్టీ నాయకులు వచ్చి సమస్యను పరిష్కరిస్తామని చెప్పకపోవడం విడ్డూరంగా ఉందని రైతన్నలు వాపోతున్నారు. ఇప్పటికైనా తక్షణమే స్పందించి రాష్ట్ర ప్రభుత్వం మండలానికి సరిపడు యూరియాను సరఫరా చేయవలసిందిగా రైతన్నలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



## ప్రధానమంత్రి మోదీజీ చిత్రపటానికి క్షీరాభిషేకం

జీఎస్టీ సంస్కరణల వల్ల పేద ప్రజలకు ఊరట..నమస్తే ఇందూర్ /మల్యాల సెప్టెంబర్ మల్యాల మండల కేంద్రంలో వస్తుసేవల పన్నులో ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణల వల్ల దేశం అభివృద్ధి చెందుతుందని పేద మధ్య తరగతి కుటుంబాలకు నిత్యావసర వస్తువులు చౌకధరలకే దొరుకుతాయని దీంతో బోలెడన్ని ప్రయోజనాలు చేకూరుతాయని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు అన్నారు. మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం మండల కేంద్రంలోని అంగడి బజార్లో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాచర్ల రమేష్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. కెల్లేటి రమేష్. జనగాం రాములు. పులి సంకీర్త్. డబ్బు గోవర్ధన్ రెడ్డి. గొర్రె గంగయ్య. నీలం రవి. పిల్లి రాజశేఖర్. గుండేటి గంగారం. రుత్త కిషన్. చిన్న సందీప్. లక్ష్మారెడ్డి. కంచర్ల రాజు. గంగిశెట్టి రాజేష్. ఉప్పుల వంశీ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు



## ఘనంగా ప్రొఫెసర్ కోదండరాం పుట్టినరోజు వేడుకలు..

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫాషర్ కోదండరాం పుట్టినరోజు వేడుకలను ఖమ్మం నగరంలో ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఫేక్ సర్దార్ హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిపల్లి రవి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ప్రొఫెసర్ కోదండరాం పుట్టినరోజు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కోదండ రామ్ సార్ సారధ్యంలో అన్ని సంఘాలను కలుపుకుని ఉద్యమాన్ని ముందుండి నడిపించిన ఘనత కోదండరాం కే దక్కుతుందని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తరువాత కూడా అనేక సమస్యలపై కోదండరాం సార్ తన బాణీని వినిపించారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఫేక్ సర్దార్ హుస్సేన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిపల్లి రవి జి ఉపాధ్యక్షులు తిప్పర్తి రామాచారి జే మనోజ్ హరీష్ మధు గోపి సాయి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.ఆకట్టుకున్న కళాకారుల పాటలు.కోదండరాం సార్ పుట్టినరోజును పురస్కరించుకుని పలువురు కళాకారుల బృందం ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో పాటలు పాడి అందరినీ ఆకట్టుకున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నరేంద్ర మోడీ విదేశీ పత్తి దిగుమతి పై పన్ను ఎత్తివేసి దేశ

## రైతాంగానికి ఉరి బిగించే చర్యలను మానుకోవాలి



కోలేటి నాగేశ్వరరావు ఖమ్మంజిల్లా కార్యదర్శి అఖిలభారత ఐక్య రైతు సంఘం... ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుకేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతి పై ఉన్న 11 శాతం పన్ను రద్దు చేయటానికి వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో ఆందోళన నిర్వహించి వ్యవసాయ అధికారి కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కోలేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం రోజు రైతాంగ ప్రయోజనాలు కాపాడతానని వాగ్దానం చేసి నా నరేంద్ర మోడీ నాలుగు రోజులకే పత్తి రైతాంగం ప్రయోజనాలను పణంగా పెట్టి విదేశీ పత్తి దిగుమతుపై 11% సుంకానీ టెక్స్టైల్ బిల్లు యజమానుల ప్రయోజనాల కోసం మరియు అమెరికన్ కంపెనీల ప్రయోజనాల కోసం రైతులను బలి పశువులుగా మార్చారు ఈ చర్య వలన టెక్స్టైల్ కంపెనీలు విదేశీపత్తిని దిగుమతి చేసుకొని తమ గోడౌన్ లో నింపుకుంటాయి మన దేశ పత్తి మార్కెట్లోకి వచ్చే టైంకి ఈ విధంగా విదేశీ పత్తిని దిగుమతి చేసుకోవడం వల్ల మన పత్తి ధరలు పడిపోయి రైతాంగం విపరీతంగా నష్టపోతారు పెట్టుబడి దారుల ప్రయోజన కోసం తీసుకున్న ఈ చర్య భారత రైతాంగం ప్రధానంగా పత్తి రైతాంగం దివాలా తీసి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుంది దేశంలో 60 లక్షల పత్తి రైతుల ఉసురు పోసుకునే ఈ చర్యలను జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలి స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం పత్తికి పదివేల రూపాయల మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి ఆత్మహత్య చేసుకున్న రైతాంగ కుటుంబాలకు 25 లక్షల ఎక్స్గ్రేషియా వారి పిల్లల చదువుకు ఏర్పాటు వారి రుణాలను మాఫీ చేయాలి కాటన్ కార్పొరేషన్ ను పునః నిర్మించి పత్తి సేకరణ కేంద్రాలను పెంచాలి పత్తి కొన్న ఎనిమిది గంటల్లోపే డబ్బులు చెల్లించాలి వీటితోపాటు ఇప్పటికే చేసుకున్న వాణిజ్య ఒప్పందాలను రద్దు చేసుకోవాలి రైతాంగ ప్రయోజనాలను కాపాడాలి తదితర డిమాండ్లతో ఈ నెల 10న ఖమ్మంలో సంయుక్త కిసాన్ మోర్చా భాగస్వామ్య రైతు సంఘాలతో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యాలయంలో సదస్సును ఏర్పాటు చేస్తున్నాం ఈ సదస్సులో కేంద్ర రాష్ట్ర సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు పాల్గొన్నారు. రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొనాలి ఈ కార్యక్రమంలో రైతులు తోటకూరి పుల్లారావు అంబటి మల్లికార్జున్ తాత వెంకటి నారపోగు వెంకటేశ్వర్లు వంకాయలపాటి అప్పారావు సుమన్ మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.



## లైఫ్ ఇన్సూరెన్స్ అనేది ప్రతి ఒక్క కుటుంబమునకు ఒక ఆర్థిక భరోసా.. మేడిపల్లి ఎస్సై కృష్ణయ్య

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి ఒక కుటుంబానికి ఇంటి యజమాని కోల్పోయి కుటుంబమంతా నిరాశ్రయులు అయిన కుటుంబానికి ఆర్థిక భరోసా ఇచ్చేది ఒక ఇన్సూరెన్స్ మాత్రమే ఎందుకంటే కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న యజమాని అతను ఉన్నా లేకున్నా కుటుంబంలో పిల్లలు అయ్యర్ ఎడ్యుకేషన్ గానీ ,పిల్లల పెళ్లిళ్లకు గాని ,రిటైర్మెంట్ ఏజ్ లో పెన్షన్ లా గాని ఇచ్చేది ఒక ఇన్సూరెన్స్ మాత్రమే అందుకే ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు ఇన్సూరెన్స్ తీసుకొని మీ కుటుంబానికి ఒక ఆర్థిక భరోసా ఇచ్చిన వాళ్ళు అవుతారని మేడిపల్లి ఎస్సై కృష్ణయ్య అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం నారపల్లి కి చెందిన దూదిపాల ప్రవీణ్ రెడ్డి అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం జరిగినది. అతను గతంలోనే టాటా ఐ ఏలో టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకో వలన ఈరోజు వారి ఇంటి వద్ద దూదిపాల ప్రవీణ్ రెడ్డి భార్య అనిత కు క్లైమ్ చెక్కును మేడిపల్లి ఎస్సై కృష్ణయ్య చేతుల మీదుగా వారి భార్యకు అందించడం జరిగినది. ఈ సందర్భంగా టాటా ఐ ఏ బేగంపేట బ్రాంచ్ ఏ డి ఓ ఏ రాజేంద్ర చారి మాట్లాడుతూ టాటా ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ అందిస్తున్న టర్మ్ ఇన్సూరెన్స్ కుటుంబానికి అండగా నిలవడంతో పాటు వారికి ఒక ఆర్థిక భరోసా కల్పిస్తుంది అన్నారు. అందుకే ప్రతి ఒక్క వ్యక్తి ఒక టర్మ్ పాలసీ తీసుకొని తన కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంలో ముందుండాలి అన్నారు. ఇటీవలే ఎం డి ఆర్ టి సాధించిన సదానంద్ మాట్లాడుతూ ఇన్సూరెన్స్ తీసుకోవడం ద్వారా వారి కుటుంబానికి ఒక ఆర్థిక భరోసా కల్పించిన వాళ్ళు అవుతారు. అలాగే ఆర్థిక క్రమశిక్షణతో పాటు కుటుంబ భవిష్యత్తుకు ఒక రక్షణ వలయంగా పనిచేస్తుంది. టీమ్ నెంబర్ నరేందర్ మాట్లాడుతూ ప్రవీణ్ రెడ్డి లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకోవడం ద్వారా ఈరోజు ఆయన కుటుంబానికి ఆర్థిక భరోసా తో పాటు చేయూత ఇచ్చే విధంగా సహకరించడం లో లైఫ్ ఇన్సూరెన్స్ అనేది ఎంతో తోడ్పాటు ఇచ్చింది అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బిజినెస్ అసిస్టెంట్ షేక్ పీర్, మామిడాల సతీష్, నరేందర్, సురేష్ ,సదానంద్ ,శ్రీధర్ ,కిరణ్ మంచినీళ్ళ శ్రీనివాస్ ,రవి మమత,కిరణ్ తదితరులు పాల్గొన్నారు



## బీకేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

దుండిగల్ సెప్టెంబర్ 05 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మ డబల్ బెడ్ రూమ్ సముదాయంలో బీకేఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి శనివారం మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో అధికంగా పేద ప్రజలు ఉండే ప్రాంతాలలో బీకేఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తానని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తన ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిషోర్ రెడ్డితో పాటు మున్సిపల్ ఓబీసీ అధ్యక్షులు ఏ. కుమార్ యాదవ్ మున్సిపల్ మైనార్టీ అధ్యక్షులు అక్బర్ భాయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఆర్ సాదు యాదవ్,129 డివిజన్ నాయకులు శ్రీశైలం యాదవ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మౌనిష్ యాదవ్ దుండిగల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బి మహేందర్ రెడ్డి కాలనివాసులు మహిళలు యువకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మాతృమూర్తులతో భోజనం చేసే అదృష్టం అందరికి దొరకదు ఉపాధ్యాయులు....... షరీఫ్

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:05నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో ఆవంతీపురం వృద్ధాశ్రమంలో పేరూరు గ్రామ వాస్తవ్యులు షరిఫ్ పుట్టినరోజు పురస్కరించుకుని అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతృమూర్తులకి భోజనం ఏర్పాటు చేసి వారితోపాటు కలిసి భోజనం చేయడం జరిగింది ఈకార్యక్రమంలో పాల్గొన్న మేధ ఫౌండేషన్ చైర్మన్ వేణుగోపాలచారి మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా తన వృత్తి పట్ల నిబద్ధతతో ఎందరో శిష్యుల అభిమానం పొందిన షరిఫ్ సార్ పుట్టినరోజు తన పుట్టినరోజు వృద్ధాశ్రమంలోని మాతృమూర్తులకి భోజనం అందించి వారి దీవెనలు ఆశీస్సులు పొందటం స్ఫూర్తిదాయకం అని అన్నారు ఉపాధ్యాయులు షరిఫ్ మాట్లాడుతూ అమ్మ నాన్న కోల్పోయిన వారికి వాళ్ళ విలువ తెలుస్తుంది అందరూ ఉండి కూడా వృద్ధాశ్రమంలో గడపటం అంటే చాల భాదకరం మనం వారికోసం కొంత సమయం కేటాయించి వాళ్ళలో మానసిక ధైర్యం సంతోషం కలిగించాలని కోరుకుంటున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో అమీర్అలి ఫౌండేషన్ చైర్మన్ సభ్యులు సత్తార్ ఖాధర్ జాని పోగుల సందిప్ విష్ణుచారి రఘు పాల్గొన్నారు

## రోటరీ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా బుక్క రజని



కామారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హరిత కాలనీకి చెందిన బుక్క రజని కి రోటరీ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలి పురస్కారానికి ఎంపిక కావడం జరిగింది. విద్యార్థులకు నూతన బోధనా పద్ధతులను ఉపయోగించి విద్యా బోధన చేస్తున్నందుకు తాను ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది.ప్రస్తుతం ఎల్లారెడ్డి నియోజకవర్గ లింగంపేట్ మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ బాలికల పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా విధులను నిర్వహించడం జరుగుతుంది.గతంలో కామారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా, బీసీ టి యు,పి ఆర్ టి యు ల ఉత్తమ ఉపాధ్యాయునిగా పురస్కారాలను అందుకోవడం జరిగింది.ఈ అవార్డుకు ఎంపిక చేసిన రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి,అధ్యక్షుడు యాచం శంకర్ ప్రధాన కార్యదర్శి సబ్బని కృష్ణ హరి,కోశాధికారి పర్శ వెంకటరమణ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డును జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ లో శుక్రవారం రోజున ఈ పురస్కారాన్ని అందజేయడం జరుగుతుంది.



## ఏకదంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

గండీడ్ సెప్టెంబర్ 4 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోగణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.గణనాథుడి ఆరాధనతో ప్రతి ఇంట సంతోషం, ఐశ్వర్యం, అభివృద్ధి నిండాలని కోరుకుంటూ. ఈ పండుగ మనలో భక్తి, శక్తి మాత్రమే కాక ఐకమత్యం, స్నేహభావాన్ని పెంపొందిస్తుంది. యువత పూజలతో పాటు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సమాజానికి మార్గదర్శకంగా నిలవాలి. గణనాథుడి ఆశీస్సులతో రెడ్డిపల్లి గ్రామం మరింత అభివృద్ధి సాధిస్తుంది అని అన్నారు.నవరాత్రి ఉత్సవాల్లో ప్రజలందరికీ పూజ ఫలితం కలగాలని కమిటీ సభ్యులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో. జోగు చెన్నయ్య, గాజుల కృష్ణయ్య, పిట్ల శ్రీనివాస్, గాజుల కేశవులు, పిట్ల లాలు ప్రసాద్, మున్నూరు చంద్రు, గాజుల లక్ష్మయ్య, గాజుల కేశవులు, గ్రామ యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



## యువత స్వయం శక్తితో ఎదగాలి

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు ఐతరాజు శివ నూతనంగా ఏర్పాటుచేసిన మద్రాస్ తాటి బెల్లం టి షాపు ప్రారంభ కార్యక్రమంలో శుక్రవారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదగాలని , చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, ధర్మోజి గూడెం గ్రామ స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జ్ కొయ్యడ సైదులు గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లబోతు నారాయణ ,మాజీ ఎంపిటిసి కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, వీరమల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం కార్యక్రమం



ప్రజా గొంతుకు న్యూస్ నర్సంపేట హనుమకొండ లోని నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాసంలో గణనాథుడి నిమజ్జనం ఘనంగా జరిగింది.9 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి నేడు నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుమార్తె అనన్య రెడ్డి చేతుల మీదుగా పద్మాక్షమ్మ గుట్ట వద్ద ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు. గణనాథుడికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దంపతులు వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు నర్సంపేట నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని గణనాథుడిని వేడుకున్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం6 సెప్టెంబర్ 2025



## లింగారెడ్డిగూడెంలో 43 ఏళ్ల గణేష్ సంబరం ఐక్యతకు చిహ్నం



డీజేలు, మైకులు లేకుండా భజనలతో వినాయక నవరాత్రి ఘనంగా జరుపుకున్న గ్రామంషాద్‌నగర్, సెప్టెంబర్ 06 (ప్రజా గొంతుక):లింగారెడ్డిగూడెం గ్రామంలో గత 43 ఏళ్లుగా గణపతి నవరాత్రి వేడుకలు ఊరంతా ఐక్యతతో ఘనంగా జరుగుతున్నాయి. ఒకే వినాయకుడిని ప్రతిష్ఠించి, గ్రామం మొత్తం ఏకతాటిపై నిలిచి ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. రెడ్డి సంఘం భవనంలో చల్లా సుదర్శన్ రెడ్డి, పెద్ద వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ సంప్రదాయం, ప్రస్తుతం అమరలింగేశ్వర భజన మండలి ఆధ్వర్యంలో కొనసాగుతోంది.ఈ గ్రామం మాజీ ఎమ్మెల్యేలు భీష్వ కిష్టయ్య, బక్కని నర్సింలు, మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి వంటి నాయకులను అందించింది.అయినప్పటికీ, రాజకీయ భేదాలను పక్కనపెట్టి, వినాయక పూజల్లో గ్రామస్థులంతా ఒక్కటై పాల్గొంటారు.కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ మాట్లాడుతూ, "మా గ్రామంలో గణేష్ వేడుకలు డీజేలు, మైకులు లేకుండా కేవలం భజనలు, పూజలతోనే జరుగుతాయి. ఈ సంప్రదాయం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవాలి," అని గర్వంగా చెప్పారు.



## అన్నధాన కార్యక్రమం

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 05 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 డివిజన్లో నిర్వహిస్తున్న శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జై భీమ్ యూత్ అసోసియేషన్ గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణేష్ పూజ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమకారులు. ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా శ్రీ గణపతి ప్రతిష్ట పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ పూజా కార్యక్రమంలో ఉద్యమకారులు సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, కిషన్ రావు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, ప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు కాలనీవాసులు స్థానికులు పాల్గొన్నారు.

### రికార్డ్ స్థాయిలో ఎమ్ ఎన్ రెడ్డినగర్ కాలనీ

## గణేష్ లడ్డు వేలం



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 05 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132వ డివిజన్లోని ఎం.ఎన్.రెడ్డి కాలనీ ఫేస్ 1 లో గురువారం వినాయక మండపం వద్ద జరిగిన లడ్డు వేలంపాటలో 1,20,001/- రూపాయలకి మొదటి లడ్డు దక్కించుకున్న దంపతులు మాధురి విజయ్ లు. గత మూడు సంవత్సరాలుగా లడ్డుని తమ సొంతం చేసుకోవడం ప్రత్యేకం. కలశాన్ని 92001/- రూపాయలకు సొంతం చేసుకున్న మహిళా భక్తురాలు స్వరూప.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సూదుల సంపత్ గౌడ్ అసోసియేషన్ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానం



షాద్‌నగర్, సెప్టెంబర్ 5 (ప్రజా గొంతుక):ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు%-%2025 కార్యక్రమం షాద్‌నగర్‌లో ఘనంగా జరిగింది. తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల నిర్వహణల సంఘం (టిఆర్ఎస్ఎంఏ) ఆధ్వర్యంలో సాయి రాజా కన్వెన్షన్ హాలులో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది.పట్టణంలోని 46 పాఠశాలలకు చెందిన ప్రీ ప్రైమరీ, ప్రైమరీ, హైస్కూల్ విభాగాల 180 మంది ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు.ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి టీ. మనోహర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక భూమిక వహిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలను జ్ఞానం, నీతి, విలువలతో తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి అమూల్యమని తెలిపారు.గౌరవ అతిథిగా పాల్గొన్న టాగోర్ హైస్కూల్ ప్రతినిధి, టిఆర్ఎస్ఎంఏ సీనియర్ సభ్యుడు ఎన్.కె. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ %-% "తల్లిదండ్రులు జన్మనిస్తే, జీవితాన్ని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే" అని అభిప్రాయపడ్డారు.ప్రత్యేక అతిథిగా హాజరైన షాద్‌నగర్ ఇంగ్లీషు మాధ్యమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, టిఆర్ఎస్ఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.వి.ఎన్. స్వామి మాట్లాడుతూ ఉపాధ్యాయుని కీర్తి ఆయన విద్యార్థుల ద్వారా ప్రతిబింబించాలని అన్నారు. ఆధునిక శిక్షణ విధానాలు, మారుతున్న విద్యా అవసరాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు సన్నద్ధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి, వంశీకృష్ణ, రఫత్ సుల్తానా, స్వాతి రెడ్డి, ఆనంద్, రిజ్వాన్, భీమ్ శంకర్, మధుసూదన్, యూసఫ్, రాజన్, సతీష్, కల్పన, సుధాకర్ రెడ్డి, వీరేష్, రాజు, రవి ప్రకాష్, పావని, నరేందర్, వెంకటరమణ, వెనిలా, ఆశిష్ బాబు, సాంకుట్టి, నవీన్ కుమార్, కవిత, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న ఉద్యమ నేతలు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 05 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 డివిజన్ లో నిర్వహిస్తున్న శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ గాయత్రి నగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ పార్ట్ 2, కళా అచ్యుత వర్ధన్, విజయ భాస్కర్, శివారావ్ ఆధ్వర్యంలో గణేష్ పూజ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమకారులు. ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా శ్రీ గణపతి ప్రతిష్ట పూజా కార్యక్రమం నిర్వహించబడుతుంది..ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఉద్యమకారులు నాయకులు సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, కాశీ నాగేష్, కాలే గణేష్ అధిక సంఖ్యలో భక్తులు కాలనీవాసులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు



షాద్‌నగర్ :సెప్టెంబర్ 05(ప్రజా గొంతుక)"చిన్న పిల్లల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు. చిన్నారులకు వైద్యం చేయడం అంటే దేశానికి సేవ చేసినట్లే" అని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డిఅన్నారు.షాద్‌నగర్ మహబూబ్‌నగర్ రోడ్డులో డాక్టర్ వినోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రఘు చిల్డ్రన్స్ హాస్పిటల్ గురువారం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ "మన పిల్లల భవిష్యత్తు బలపడాలంటే ఆరోగ్యకరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలి. అలాంటి ఉద్దేశంతోనే ఈ ఆసుపత్రి ఏర్పాటు కావడం ఆనందకరం" అంటూ యాజమాన్యాన్ని అభినందించారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బీఎస్ సుధీర్, జూపల్లి కౌసల్య శంకర్, మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ యువత అధ్యక్షుడు లంకల రాఘవేందర్, నాయకులు రాజు గౌడ్, గంధం ఆనంద్, రమణ, మల్లుల మురళి, హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



### ట్రినిటి హైస్కూల్ ఆధ్వర్యంలో

## గురుపూజోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ హైస్కూల్ గురుపూజోత్సవం సరళ మైసమ్మ దేవాలయం వద్ద గురుపూజోత్సవం ఘనంగా చేశారు ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ముఖ్య అతిథిగా వచ్చారు గురుపూజోత్సవ సందర్భంగా శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు మాజీ చైర్మన్ రాజు మాట్లాడుతూ శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తిని రాష్ట్రపతి వరకు ఎదిగారు అలాగే ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది సమాజంలోని డాక్టర్లని లాయర్లని అధికారులని అందరినీ తయారు చేసేది ఉపాధ్యాయులు మాత్రమే అని అన్నారు అలాగే ఒక దేశం అభివృద్ధి చెందాలంటే ఆదేశంలో ఉపాధ్యాయులు పాత్ర ఎంత ఉంటుందని అన్నారు అలాగే సరళ మైసమ్మ దేవాలయం ఆవరణలో ఆవరణలో గురువుల వారిని సన్మానించాము నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల చైర్మన్ కే వి బి కృష్ణారావు పంతంగి మాజీ సర్పంచ్ సత్యం గారు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు

### మట్టి గణపతిలో ఆదర్శం గా నిలిచిన నెంటూర్ గ్రామస్తులు



గజ్వేల్ సెప్టెంబర్ 05 ( ప్రజా గొంతుక )మట్టి గణపతిని ప్రతిష్ఠించడంలో ఎన్నో గ్రామాలను నేడు నెంటూర్ గ్రామం ఆదర్శంగా నిలుస్తుందని శుక్రవారం నాడు వర్గల్ మండలంలోని నెంటూర్ హనుమాన్ భక్త బృందం వారిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేసిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... నెంటూర్ గ్రామానికి ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. గత కొన్ని సంవత్సరాలనుండి ప్రతి సంవత్సరం మట్టి గణపతిని ప్రతిష్ఠించడమే కాకుండా నిమజ్జన సమయంలో గ్రామ భక్తులందరు కలిసి పల్లకిలో గణపతిని ఊరేగిస్తూ భగవన్నామ స్మరణతో భజన చేస్తూ గ్రామ పురవీదుల గుండా మంగళహారతులతో గణపతిని నిమజ్జనం చేయడం అన్నది వీరి ప్రత్యేకత అన్నారు.అందరు కలిసి చేసే గొప్ప పండుగ గణపతి పండుగా అని నేడు యావత్ భక్త బృందానికి తెలియజేశారన్నారు. హనుమాన్ భక్త బృందం వారు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ.... ఆధ్యాత్మికంగా మమ్మల్ని గుర్తించి ప్రోత్సాహించడం రామకోటి రామరాజు నిర్వీరామ రామభక్తి అమోఘం అని కోనియాడారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్త బృందం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్.సి.హెచ్.పి.ని సందర్శించిన డైరెక్టర్



ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 5/ : భద్రాద్రి కొత్తగూడెం సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ %౦% ప్రాజెక్ట్) శ్రీ కొప్పుల వెంకటేశ్వర్లు ఈ రోజు కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.హెచ్.పి ను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా, ఆయన ఆర్.సి.హెచ్.పి నుండి రైలు ద్వారా బొగ్గు రవాణా వివరాలను ఎస్.ఈ. (ఈ అండ్ ఎం) షేక్ కరీముల్లా ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా, ఆర్.సి.హెచ్.పి.లో బొగ్గు రవాణా ప్రస్తుత స్థితి, అందుబాటులో ఉన్న సౌకర్యాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం, త్వరలో ప్రారంభం కానున్న వి.కె. కోల్ మైన్ నుండి బొగ్గు రవాణా కోసం జరుగుతున్న ఏర్పాట్లను కూడా ఆయన సమీక్షించారు.ఈ సందర్భంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు మాట్లాడుతూ, ఏరియాలో ఉత్పత్తి అవుతున్న బొగ్గు మరియు బొగ్గు రవాణాకు సంబంధించిన వివరాలను డైరెక్టర్ గారికి వివరించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్, జనరల్ మేనేజర్లతో పాటు, ఆర్.సి.హెచ్.పి. ఎస్.ఈ. షేక్ కరీముల్లా మరియు ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్శన ఆర్.సి.హెచ్.పి.లో బొగ్గు రవాణా ప్రక్రియను మరింత మెరుగుపరచడానికి, మరియు వి.కె. కోల్ మైన్ నుండి బొగ్గు రవాణాకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించడానికి దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## గణపతి నవరాత్రి ఉత్సవాలు...



ఉప్పల్ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ పరిధిలోనికురుమ నగర్ ఫేస్ - 2 మొదటి గణపతి నవరాత్రుల సందర్భంగా కమిటీ సభ్యులందరూ శుక్రవారం ఉదయం శ్రీ మహా లక్ష్మి గణపతి హోమము అలాగే స్త్రీలచే కుంకుమార్చన కార్యక్రమం సంతోషంగా, అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారి కృప అందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బ్రహ్మచారి, రమేష్, మహేందర్, యాదగిరి, నరసింహ, శంకరయ్య, శ్రీశైలం, శ్రీనివాస్, మధు, సోమయ్య, రవి, నాగరాజు, రాకేష్, అరుణ్, అనిల్, అదేవిధంగా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 5/ సోమవారం: టీచర్స్ డే సందర్భంగా కొత్తగూడెంలోని మోడ్రన్ ఇక్రా స్కూల్‌లో ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు సమాజానికి జ్ఞానాన్ని అందించి దానిని సంస్కరిస్తారని అన్నారు. సమాజంలో ఎంత గొప్ప స్థాయిలో ఉన్నా, ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయుల దగ్గరే అక్షరాలు నేర్చుకున్నారని, కాబట్టి వారిని గౌరవించడం ఎప్పుడూ మర్చిపోకూడదని ఆయన విద్యార్థులకు సూచించారు.అయితే, విద్య ఇప్పుడు ఒక వ్యాపారంగా మారిపోయిందని, ఉపాధ్యాయ వృత్తికి ఇవ్వాల్సిన గౌరవం తగ్గిపోతోందని బాసిత్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దే గురువులను ఎల్లప్పుడూ గౌరవించాలని, వారి నుండి జ్ఞానాన్ని పొంది ఉన్నత స్థాయికి ఎదిగి దేశానికి సేవ చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల గొప్పతనాన్ని కీర్తిస్తూ తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రసంగాలు, నృత్యాలు, నాటికలు ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులు తమ ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానాతో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మూడు నెలలుగా జీతాలు రాక మిషన్ భగీరథ కార్మికులబాధలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: నిత్యం ప్రజల దాహార్తిని తీర్చే మిషన్ భగీరథ కార్మికులు గత మూడు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో మిషన్ భగీరథ కార్మికులకు జీతాలు అందజేయాలని మిషన్ భగీరథ సూపర్వైజర్ కి కార్మికులందరూ కలిసి వినతి పత్రం అందజేసి శుక్రవారం సమ్మెబాట పట్టారు. అదేవిధంగా పాఠశాలలోని మిషన్ భగీరథ కార్యాలయం ముందు బైఠాయించి పెండింగ్ వేతనాలను చెల్లించాలంటూ డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ క్రమంలో దుమ్ముగూడెం, చర్ల మండలాలకు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయింది. మండలంలో మిషన్ భగీరథ పైపులైను మరమ్మతులకు గుర్రై గ్రామాలలోని ప్రజలకు నీరు అందకపోతే వెంటనే స్పందించి మరమ్మత్తు చర్యలు చేపట్టి ప్రతి గ్రామంలోని ప్రజలకు నిత్యం దాహార్తిని తీర్చే మిషన్ భగీరథ కార్మికుల కష్టాన్ని గుర్తించి వారి పెండింగ్ వేతనాలను చెల్లించి వారి ఆకలి బాధలను తీర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సాయి చందు, శ్రీను, బోర పవన్, శ్రీకాంత్, కాము, సాయి రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## భవాని యూత్ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ



ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామం భవానీ మాత దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద భవాని యూత్ ఆధ్వర్యంలో విగ్నేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ ఆది మహావిష్ణు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి హాజరైనారు.వారు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన భవాని యూత్ కమిటీ వారిని అభినందించారు. శాంతి సహనం ప్రేమ ఇవన్నీ కూడా భగవంతునిని భక్తితో కొలిచినప్పుడే కోరుకున్నవి సాధ్యమవుతాయని ఆయన అన్నారు. సాయంత్రం లడ్డు వేలం వేయడం జరిగింది లడ్డు వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నరు. అనంతరం స్వామివారిని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జై బోలో గణేష్ మహరాజ్ కి జై అనే నినాదాలతో స్వామివారిని కొలుచుకుంటూ గ్రామ పరిధిలోని బ్రహ్మదేవుని కుంటలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## గొల్లపల్లి మండలంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ వినాయకుల దర్శనం



గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 5 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్

గొల్లపల్లి మండల కేంద్రంలోని పలు వినాయక మండపాలను సందర్శించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గణనాథులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి. ఎ ఎం సి చైర్మన్ బీమా సంతోష్. వైస్ చైర్మన్ పురపాటి రాజి రెడ్డి. డైరెక్టర్లు కట్ట లక్ష్మణ్రావు చాడ సత్తన్న.జెరిపోతుల కొమురయ్య. మాజీ సర్పంచ్లులు చిర్ర గంగాధర్. పురాంశెట్టి వెంకటేష్.మండల యూత్ ప్రెసిడెంట్ పురాంశెట్టి గౌతమ్. టౌన్ ప్రెసిడెంట్ నేరెళ్ల మహేష్. సీనియర్ నాయకులు రాపల్లి గంగన్న.తడగొండ విజయ్. చెవుల మద్ది గంగాధర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు సాట్ల ఎల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

## మహిళల గాజుల పండగ



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ఈమధ్య తెలంగాణలోని పల్లెల్లో మహిళలు పిల్లలు ఫ్రెండ్షిప్ గాజుల పండుగను జరుపుకుంటూ కొత్త ట్రెండుకు శ్రీకారం చుట్టారు. రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో అందరూ కలిసి స్థానిక రామాలయం గుడిలో గాజుల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. గాజుల పండుగ ప్రధానంగా ఇద్దరు మహిళలు కలిసి తమ ఫ్రెండ్షిప్ ఎప్పుడూ ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ సరికొత్త ట్రెండును కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా మహిళలు డీజే పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సందడిగా గడిపారు. ఇలాంటి సాంప్రదాయం కుటుంబ అనుబంధాలను పెంచడమే కాకుండా గొడవలు ఉన్న తొలగిపోయి సంతోషాలు ఉండిపోతాయని అంటున్నారు.



## రైతు సాయుధ పోరాట ఉత్సవాలను జయప్రదం చేయండి

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 5 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతు సాయుధ పోరాట ఉత్సవాలను జయప్రదం చేయండి సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఈనెల 11 నుండి గ్రామ మండల జిల్లా కేంద్రాలను వీరరాజుండాలు ఎగురవేసి చరిత్రను ప్రజలకు వివరించాలని సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ప్రభాకర్ భవన్లో శు క్రవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జగిత్యాల జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సమావేశం ములుగురి హనుమంతు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందే సిపిఐ పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది అన్నారు 77వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలలో నాటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పార్లమెంటు సభ్యుడు బద్దం ఎల్లారెడ్డి రావి నారాయణరెడ్డి మగ్గం మోహినుద్దీన్ ఆరుట్ల కమల రామచంద్రారెడ్డి బొమ్మగాని ధర్మ బిక్షం రాజ్ బహుదూర్ గౌడ్ అమరులైన యోధులు దొడ్డి కొమరయ్య అనవీరి ప్రభాకర్ సోయాబుల్లాఖాన్ షేక్ బందగి చాకలి ఐలమ్మ హీరోచిత భూమికోసం భుక్తి కోసం వ్యక్తి సాగర విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 మంది అమరులయ్యారని 10 లక్షల పేదలకు పంచబడిందని 3000 రజాకార్ల పాలన నుండి గ్రామాలకు విముక్తి పొందాయని వివరించారు 1948 సెప్టెంబర్ 17న నిజాం నవాబ్ హైదరాబాద్ సంస్థానం తెలంగాణలో విలీనం అయింది అన్నారు ఈ చరిత్ర ప్రజలకు వివరించాలని అన్నారు బిజెపి ప్రభుత్వం ఈ పోరాటంలో చరిత్రను హిందూ ముస్లిం గా వక్రీకరిస్తుందని విమర్శించారు ప్రభుత్వమే అధికారికంగా కార్యక్రమం నిర్వహించాలని తెలంగాణ పాఠ్య పుస్తకాలలో చేర్చాలని తదుపరి స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచులుగా ఎంపీటీసీలుగా పోటీ చేయుటకు సిద్ధం కావాలన్నారు ముందుగా సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి పార్లమెంటు సభ్యుడు సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం సహాయ కార్యదర్శి ఎరుగు రాల భూమేశ్వర్ మాజీ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ ఎర్రదండి భూమయ్య జిల్లా నేతలు సుతారి రాములు మహమ్మద్ మౌలానా ఎండి ముఖం, మహమ్మద్ ఉస్మాన్ కొక్కుల శాంత అన్నం రాదా మాడిశెట్టి కిరణ్ కొండ రాజయ్య సనిగారపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

### వినాయక లడ్డూ 1.61 లక్షలకువేలంపాటలో కైవసం చేసుకున్న

## మంచన్‌పల్లి ప్రియాంక రమేష్ గౌడ్ దంపతులు



షాద్‌నగర్, సెప్టెంబర్ 5 (ప్రజా గొంతుక)షాద్‌నగర్ మున్సిపాలిటీ 9వ వార్డు ఎస్ఆర్ నగర్ కాలనీలో వినాయక మండపంలో లడ్డూ వేలంపాట అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా లడ్డూ రూ.1,61,000 ధర పలికింది. మల్లికార్జున కాలనీకి చెందిన మంచన్‌పల్లి ప్రియాంక%-%రమేష్ గౌడ్ దంపతులు విజయవంతంగా కైవసం చేసుకున్నారు.తర్వాత వారు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ "నవరాత్రులలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించాం. కాలనీ వాసులందరూ కలసి ఘనంగా జరుపుకున్న ఈ ఉత్సవాలువిజయవంతమయ్యాయి. విఘ్నేశ్వరుని దయవల్ల అందరికీ సుఖశాంతులు కలగాలని కోరుకుంటున్నాం" అన్నారు.ఈ మహేష్, సతీష్, సంజీవ రెడ్డి, అశోక్, ప్రతాప్ రెడ్డి, నందు, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నవీన్ రెడ్డి, మల్లికార్జునప్ప, శ్రీనివాస్ రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన సీఐ మన్మధ కుమార్



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరంలోని బ్రాహ్మదేవుని కుంటను సందర్శించి గణపతి నిమజ్జనం ఏర్పాట్లను సిఐ మన్మధ కుమార్ పరిశీలించారు.దండు మల్కాపురం,పెద్ద కొండూర్ చెరువులలో నిమజ్జనానికి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకున్నామని.గణపతి మండపాల నిర్వాహకులు దండుమల్కాపురం,పెద్దకొండూరు నిమజ్జన ప్రాంతాలకు గణనాదులను తీసుకురావాలని సూచించారు.శోభయాత్రాను శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు.

## గిరిజన గ్రామాలలో పారిశుద్ధ్యం కరువు



వెంకటాపురం సెప్టెంబర్ (5) ప్రజా గొంతుక రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఉప్పెడు వీరాపురం గ్రామపంచాయతీ వెంగళరావుపేట గ్రామంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు గత కొన్ని రోజులుగా ఈ చెత్త ఎత్తకపోవడంతో ఈ వర్షాలకి అత్యంత మురుగు వాసన దుర్గంధం వలన దోమలు విపరీతంగా ప్రబలి విష జ్వరాల పాలవుతున్నారు. పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పిన దరఖాస్తు చేసుకున్న ఎలాంటి పట్టింపు లేదు. ప్రశ్నించిన ప్రజలను చెయ్యకపోతే ఏం చేస్తావ్ అని బెదిరింపులకు పాల్పడుతున్నారు. దీని గురించి ఎవరికి చెప్పాలో తెలియక ఇబ్బంది పడుతున్నము దయచేసి మండల అధికారులు తహసిల్దార్, ఎంపీడీవో, గారు కలెక్టర్ గారు, ఆ సమస్యలు తీర్చాలని డిమాండ్ చేస్తున్నాము.



## దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు

ప్రజాగొంతుక//హత్నూర సెప్టెంబర్05//ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని మండల కేంద్రమైన హత్నూర గ్రామంలోని షారుల్లా షహీద్ దర్గాతో పాటు పెద్ద దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.గురువులు ఖాలెద్ సహాబ్ ఖాద్రీ ఆయన శిష్యులతో కలిసి ప్రతి ఏటా మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజున 12రబ్బీవుల్ అవ్వల్ పర్వదినం సంగారెడ్డి జిల్లాలోని టార్జాన్ పల్లి లాల్‌మజీద్ వద్దనుండి ప్రత్యేకంగా గ్రంథం చాదర్ తీసుకొచ్చి షారుల్లా షహీద్ పెద్ద దర్గాలో సమర్పించిన అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అష్టైశ్వర్యాలు సిరిసంపదలు కలగాలని ఆయురారోగ్యాలతో కలిసిమెలిసి ఉండాలని సమయానికి వర్షాలు పడి పాడిపంటలు బాగా పండాలని రైతుల ముఖంలో సంతోషం వెదజల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హత్నూర గ్రామ తాజా మాజీ సర్పంచ్ వీరస్వామి గౌడ్ మండల మైనార్టీ అధ్యక్షులు అల్తాఫ్ హుస్సేన్ నాయకులు ఇస్మాయిల్ అహ్మద్ హుస్సేన్ వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం6 సెప్టెంబర్ 2025

# నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం





జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 5 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ పెగడపెల్లి మండల కేంద్రంలో వస్తుసేవల పన్నులో ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణల వల్ల దేశం అభివృద్ధి చెందుతుందని పేద మధ్య తరగతి కుటుంబాలకు నిత్యావసర వస్తువులు చౌకధరలకే దొరుకుతాయని దీంతో బోలెడన్ని ప్రయోజనాలు చేకూరుతాయని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మద్రిపెల్లి సత్యమ్ అన్నారు. పెగడపెల్లి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జీఎస్టీ స్లాబ్ రేట్లను తగ్గించడం వల్ల రాష్ట్రాల ఆదాయం కోల్పోతామని కొన్ని రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయని వారికి పేద మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలతో అవసరం లేదన్నట్లు ప్రభుత్వాలకు ఆదాయమే ధ్యేయంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.జీఎస్టీ సవరణ వల్ల తెలంగాణ ప్రభుత్వం ఆరువేల కోట్లు నష్టపోతుందని ఇది సరైన పద్ధతి కాదని తెలంగాణ ప్రభుత్వ పెద్దలు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు.గతంలో పెట్రోల్ పై ముప్పది రెండు రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా పన్ను రూపంలో వసూలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తె అట్టి పన్నును రద్దు చేస్తామని చెప్పి ఇంతవరకు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం చేసిన సరళీకృత పన్ను విధానం ద్వారా దేశీయ ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతుందని అమెరికా అగ్రరాజ్యం భారత్ పై పన్నుల రూపంలో ఎంత టారిఫ్ వేసిన భారతదేశానికి ఒరిగే నష్టం ఏమీ లేదని నరేంద్రమోడీ ప్రభుత్వం రుజువు చేస్తుందని అన్నారు.పండుగల వేల కేంద్ర ప్రభుత్వం భారతదేశంలోని రైతులకు,విద్యార్థులకు,మహిళలకు,పేద మధ్య తరగతి ప్రజలకు మోదీ పెద్ద గిఫ్ట్ ఇచ్చారని కొనియాడారు.ఒకే దేశం ఒకే ప్రజా,ఒకే దేశం ఒకే పన్ను,ఒకే దేశం ఒకే ఎలక్షన్,ఒకే దేశం ఒకే రేషన్,ఒకే దేశం ఒకే చట్టం లాంటి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూ ప్రపంచ దేశాలతో పోటీ పడి అగ్రరాజ్యాల సరసన భారతదేశాన్ని నిలబెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ హయంలో భారతదేశాన్ని అమెరికా ముందు మోకరిల్లెలా చేసిందని కానీ నేడు నరేంద్రమోది నాయకత్వంలో అమెరికా కు వెన్నులో వణుకు పుట్టేలా చేస్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు గంగుల కొమురెల్లి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య ఉపాధ్యక్షులు వరద రాము బిజెవైఎం మండల అధ్యక్షుడు జక్కుల హరీష్ నాయకులు తడగొండ శ్రీనివాస్ కడారి జనార్దన్ బల్కం కుమారస్వామి సునీల్ తదితరులు పాల్గొన్నారు..




# ఉపాధ్యాయులకు ఘన సత్కారం.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు లయన్స్ క్లబ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో 'జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం' ను పురస్కరించుకొని మండల పరిధిలోని గర్రెపల్లిలో తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలోని 30 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, లెక్చరర్లను క్లబ్ ప్రతినిధులతో కలిసి అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు సహకారంతో జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం తిరుమల్ రావు రానున్న బతుకమ్మ పండుగ దృష్ట్యా 100 కోలాటం కోలలను కళాశాల ప్రిన్సిపల్ చేతుల మీదుగా విద్యార్థినులకు అందజేశారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. గొప్ప విద్యావేత్త, పండితుడు, తత్వవేత్త, దేశ మొట్ట మొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతిగా దేశానికి విశేషమైన సేవలను అందించిన భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా సెప్టెంబర్ 5 ను "జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం"గా జరుపుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, పూసాల సాంబమూర్తి, తమ్మనవేని సతీష్, పూసాల రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ గోల్డి బల్బీర్ కౌర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం

తరిగొప్పులమండలం ప్రజా గొంతుక ప్రతినిధి భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేయడం జరిగింది .ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ జీఎస్టీ సంస్కరణల వలన ప్రతీ రోజు ఉపయోగించే నిత్యఅవసరాలపై భారీగా జీఎస్టీ తగ్గింపు వలన పేద మధ్యతరగతి కుటుంబాల కు ఆర్థిక భారం తగ్గుతుంది అన్నారు అదేవిధంగా రైతులకు, వ్యవసాయ రంగానికి తోడు ముఖ్యంగా ట్రాక్టర్లు, ,డ్రిప్ ఇరిగేషన్, వ్యవసాయ యంత్రాలపై పన్ను 18% నుండి 5% కి తగ్గింపు ఎంతో ఉపయుక్తకరం అన్నారు, హెల్త్‌కేర్ మరింత అందుబాటులో ఉంటుందన్నారు. సాధారణ కుటుంబం నుండి రైతు వరకు,అందరికీ ఉపశమనం కలిగించే మహత్తర సంస్కరణ అన్నారు ప్రజల జీవన ప్రమాణం మెరుగుపరచడమే లక్ష్యం గా బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోంది అని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఎడెల్లి రామ నర్సింహారెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శిలు పబ్బోజు రాం బ్రహ్మచారి, కొన్నే రాజు, యువ మోర్చా మండల అధ్యక్షులు చిలువేరు వెంకటేష్ గౌడ్ ఓ బి సి మోర్చా మండల అధ్యక్షులు కావటి రాజు , కలకుంట్ల రాజేందర్ ,బూత్ అధ్యక్షులు మూడవత్ రవి నాయక్, సాంబరాజు ,అంకం నాగభూషణం గోగు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



వెంకటాపురం సెప్టెంబర్ (5) ప్రజా గొంతుక రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు దేశ ప్రజల శ్రేయస్సు కోసం అనేక నిత్యవసర వస్తువులు సిమెంటు,టీవీ, ఇన్సూరెన్స్, మెడిసిన్, తదితర వస్తువులు జిఎస్టి శాతాన్ని చాలా వరకు తగ్గించి. ప్రజలు సంతోషంగా జీవించే విధంగా తీసుకున్న. నిర్ణయానికి మద్దతుగా శుక్రవారం ఐదో తారీకు నాడు ఆర్ఎంబి గెస్ట్ హౌస్ వద్ద వెంకటాపురం మండల అధ్యక్షులు రమెల్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్, సునీల్ మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు తోట సతీష్, ట్రెజరర్ చట్టం ఈశ్వరరావు, మండల కార్యదర్శి నోముల శ్రీ కిషన్, మండల సెక్రెటరీ కోకిల శ్రీను, మహిళా మోర్చా అంక దుర్గ, రా మెల్ల రాజు కుంజా నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజోత్సవం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మన గురుదేవ్ విద్యాలయం లో గురు పూజోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు హెచ్. జీ.వి ప్రసాద్,అకడమిక్ కో ఆర్డినేటర్స్ ఎం.వి.సుబ్రహ్మణ్యం,జి.శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పదవ తరగతి విద్యార్థినులు గురు బ్రహ్మ గురు విష్ణుః అంటూ తమ నృత్యం తో అలరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గిరి,అకడమిక్ కోఆర్డినేటర్స్ ఎం.వి సుబ్రమణ్యం,జి.శ్రీనివాస్ కలసి విశ్రాంత ఉపాధ్యాయులు గురువులు అయిన జవ్వాది.నరేంద్ర ని ఘనంగా సన్మానించారు.పదవ తరగతి విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు ప్రతి రోజూ తమ సహకారాన్ని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడటం లో ముఖ్య పాత్ర పోషిస్తున్న ఆయాలను , స్కావెంజర్స్ ను మరియు బస్సు డ్రైవర్ల ను ఘనంగా సత్కరించారు. తరువాత ఉపాధ్యాయ బృందాన్ని సత్కరించారు. పదవ తరగతి విద్యార్థులు తమ ఆట పాటలతో అలరించారు.

# 42 శాతం,బీసీ రిజర్వేషన్లకు అడ్డు వస్తే, బీసీల సత్తా ఏంటో చూపిస్తాం

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు,శ్రీనివాస్,




సత్తుపల్లి సెప్టెంబర్ 5 ప్రజా గొంతుక న్యూస్ :రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణమాచారి.స్థానిక ఖమ్మం నగరంలోని ఖానాపురంలో జరిగిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆ సంఘం జిల్లా అద్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ,రాబోయే స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకుంటే రాష్ట్రంలో ప్రళయం సృష్టిస్తామని తెలియచేశారు జనాభాలో 56% ఉన్న ప్రజలకు న్యాయం చేయటం కోసం అందరూ సహకరించాలని లేకుంటే ఏ రాజకీయ పార్టీని వదిలిపెట్టమని ఆ పార్టీలనుశాశ్వతంగా బీసీలకు దూరం చేస్తామని బీసీల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమాచారి మాట్లాడుతూ సంఘ నిర్మాణ కోసం ప్రతి కార్యకర్త బీసీ బిడ్డ ముందుకు రావాలని ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయాలని, లేకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంల ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య, సీనియర్ నాయకులు బొడ్డు కృష్ణ, మోడేపల్లి వెంకటాచారి, ఎనుముల రాము యాదవ్, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు రచ్చ శ్రీనివాసరావు, బండారు శ్రీనివాసరావు, పులిపాటి సంపత్, గుడ్ల శ్రీను, దరిపల్లి సాంబయ్య, చందా వీరభద్రం, అమృతం మల్లికార్జున్, కమర్థపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని లడ్డుకు భారీ ధర.



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్/రిపోర్టర్ నూక రాందాసు వేలంపాటలో 50116/- కు స్వప్న కాలనీ టౌన్ షిప్ వాసి తానిపర్తి సాయి చరణ్. సుల్తానాబాద్ స్థానికశ్రీ గణేష్ ఉత్సవ కమిటీ స్వప్న కాలనీ టౌన్ షిప్ లడ్డు వేలం పాట శుక్రవారం మధ్యాహన్నం నిర్వహించారు. వేలంపాటలో స్వప్న కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 50116 /- తానిపర్తి సాయి చరణ్ %ూ/ా% తిరుపతి రావు -వసంత లు అత్యధికంగా పాడి భగవంతుని లడ్డు కైవసం చేసుకున్నారు. వారికీ గణేష్ ఉత్సవ కమిటీ, స్వప్న కాలనీ టౌన్ షిప్ తరపున శుభాకాంక్షలు తెలిపారు

# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. జయంతి







. సత్తుపల్లి సెప్టెంబర్ 5 ప్రజా గొంతుక న్యూస్ : సత్తుపల్లి పట్టణం. మున్సిపల్ ఆఫీస్ ఎదురుగ మెయిన్ రోడ్ లో, సత్తుపల్లి పట్టణం. అధ్యాపకుడి నుండి భారత రాష్ట్ర పతిగా ఉన్నత శిఖరాలను అధిరోహించిన విద్యార్థులను విద్యాపరంగా స్థిరంగా మార్గనిర్దేశం చేయడంలో ఉపాధ్యాయుల అవిశ్రాంత కృషిని ఈ దినోత్సవం అభినందిస్తుంది. పాఠశాలలు పాటలు పాడటం, పాత్ర చాలా విలువైనది. మహనీయుడుపూలమాల వేసి నివాళులు అర్పించిన. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ . గురువులు అందరికి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు కార్యక్రమం లో, చైర్మన్ దోమ ఆనంద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజాల రాణి గణేష్, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు కమల్ పాషా, ఐ శ్రీను, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, పాల్గొన్నారు.

# గణనాథుడు పూజ అన్నప్రసాదన

కార్యక్రమంలో పాల్గొన్న, మున్సిపల్ మాజీ,చైర్మన్, కూసంపూడి.మహేష్



: సత్తుపల్లి సెప్టెంబర్ 05, ప్రజా గొంతుక న్యూస్: సత్తుపల్లి మున్సిపాల్టీ పరిదిలోని 23 వ వార్డు శ్రీనివాస్ టాకీస్ రోడ్ లో గణపతి నవరాత్రి ఉత్సవలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చాంద్ పాషా, పర్వతనేని వేణు, అద్దంకి అనిల్, క్లబ్ వెంకటేశ్వర రావు, మీదే శ్రీను, బాబు, గణేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# భక్తులతో, కలిసి పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద రాగమయి.





సత్తుపల్లి,సెప్టెంబర్ 5, ప్రజా గొంతుక న్యూస్ :సత్తుపల్లి మండలం.గంగారం గ్రామంలో, శ్రీ గణపతి నవరాత్రులు పూజా కార్యక్రమం లో, భాగంగా, పెనుబల్లి మండలం, సూరయ్య బంజర తండ గ్రామంలో, చిన్నమ్మ గూడెం కారాయి గూడెం మర్లకుంట తదితర గ్రామాల్లో పూజ అన్న ప్రశ్న కార్యక్రమంలో భక్తులతో కలిసి పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద రాగమయి. అన్నప్రాసద కార్యక్రమం లో,భక్తులు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలు సుఖసంతో చల్లగా ఉండాలని,ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని, పర్యావరణకు పరిరక్షణకు మట్టి గణపతిని ప్రతిష్టించాలని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణేష్ ఉత్సవ కమిటీని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు పాడిపంటలు బాగా సమృద్ధిగా పండాలని స్వామివారి యొక్క ఆశీస్సులు అనుగ్రహం. ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి,చైర్మన్ దోమ ఆనంద్,సీనియర్ నాయకులు దాసరి వెంకట రామిరెడ్డి,ఇమ్మనేని ప్రసాద్ రావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయుకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జి ఎన్ ఎస్, యూత్ కమిటీ సభ్యులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడు లడ్డును వేలంలో, దక్కించుకున్న, చైర్మన్ ముద్వా విజయబాబు మిత్రబృందం



సత్తుపల్లి సెప్టెంబర్ 05 ప్రజా గొంతుక న్యూస్: సత్తుపల్లి టౌన్ లో మసీదు రోడ్డు,లో ఉన్న, మహారాజ్ గణేష్ ఉత్సవ కమిటీ, నాలుగో వార్డ్, మాజీ కౌన్సిలర్ మట్ట ప్రసాద్ 17వ వార్డు వేములపల్లి మధు వారి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు చాలా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గణపతి నవరాత్రుల్లో భాగంగా విశేషంగా పూజలు అందుకున్న గణనాథుడికి పవిత్రమైన లడ్డును, వేలంపాట ద్వారా దక్కించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కమిటీ వారు లడ్డును కాంగ్రెస్ నాయకులు మానస నానికి అందజేయడం జరిగింది. తొమ్మిది రోజుల గణేష్ నవరాత్రి. గణేష్ నిమజ్జనం శోభయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. గణేష్ నిమజ్జనం వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగళ హారతులతో అట పాటలతో చిన్నారుల నృత్యాలతో, బ్యాండ్ మేళా ల తో ఊరేగింపు కొనసాగించారు. ఈ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,, ఆలయ కమిటీ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పొంగులేటి ముద్వ అభిమానులు మహిళలు, చిన్నారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## స్పెషల్ బీఈడీ అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వాలి



హైదరాబాద్, సెప్టెంబర్ 5(ప్రజా గొంతుక)ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని 2024లో డీఎస్సీ రాసి మెరిట్ స్కోర్ సాధించిన స్పెషల్ బీఈడీ అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు.తెలంగాణ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలోని డా. సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి సంఘం నాయకులతో కలిసి నివాళులర్పించిన అనంతరం గిద్దె రాజేష్ మాట్లాడుతూ"విద్య సమాజానికి పునాది, ఉపాధ్యాయులు దాని రూపశిల్పులు" అన్నారు.2024 డీఎస్సీ పరీక్షలో స్పెషల్ బీఈడీ అభ్యర్థులకు 100% రిక్రూట్మెంట్ చేయాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం కేవలం 30% మాత్రమే నియమించి, 70% ప్రమోషన్లకు కేటాయించిందని, దీంతో మెరిట్ స్కోర్ సాధించిన అనేకమంది నిరాశలో మగ్గుతున్నారని తెలిపారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి తప్పును సరిదిద్దుకోవాలి. ఇప్పటికే అర్హత సాధించిన ప్రతి స్పెషల్ బీఈడీ అభ్యర్థికి ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలి" అని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బీఈడీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర నాయకులు, ఉస్మానియా యూనివర్సిటీ దివ్యాంగ సంఘం నాయకుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# చలో గంగధర

మల్యాల మండలం సెప్టెంబర్ 5 ప్రజా గొంతుక న్యూస్ మల్యాల మండల పలు గ్రామాలలో నుండి మహాగర్జన సన్నాహక సదస్సుకు బెజ్జంకి సతీష్ ఆధ్వర్యంలో బయలుదేరారు, గంగాధర మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే మహా గర్జన సన్నగా సదస్సుకు మల్యాల మండల కేంద్రంలోని ముత్యంపేట గ్రామం, కొత్తపల్లి నుండి వృద్ధులు, మహిళలు, వితంతువులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాట్లాడుతూ వృద్ధులు వితంతువులు మహిళల పెన్షన్లను పెంచేంతవరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అజయ్ మరియు మహిళా లుతదితరులు పాల్గొన్నారు

## జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5 (ప్రజా గొంతుక):బడుగుల సింహ స్వప్నం నమ్ముకున్న ప్రజల ఆశాజ్యోతి మన ప్రియతమ నాయకురాలు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయం నందు శనివారం సెప్టెంబరు 06న సరిత తిరుపతయ్య దళం ఎస్ ఆర్ టి పి అధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.కావున కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజాప్రతి నిధులు, ఆయా స్థాయిల జిల్లా, తాలూకా,పట్టణ,మండల,గ్రామాల సీనియర్, యువజన,విద్యార్థి విభాగాల నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి చేయించి ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయగలరని ఆమె కోరారు.



# ఐదుగురు ఉపాధ్యాయులకు సన్మానం

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ ,చండూర్): అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం నల్లగొండలోని చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విద్యాసంస్థలపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా బోధించాలని, విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. చండూరు మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు... చండూరు మండలం నుండి ప్రాథమిక పాఠశాలల నుండి ముగ్గురు ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల నుండి ఇద్దరు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నిక కావడం జరిగిందని వారు తెలిపారు. ఎస్ ధోని పాముల నుండి ఝాన్సీ, బోడంగిపర్తి నుండి నాగమణి, కొండాపురం నుండి భద్రయ్య, జడ్పీహెచ్ఎస్ చండూరు నుండి జీవి. వెంకటేశ్వర్, జడ్పీహెచ్ఎస్ పుల్లెంల నుండి ధర్మారావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నిక కావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చండూరు మండల విద్యాధికారివి. సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం.




ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు సుల్తానాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్రమోదీ పేద మధ్యతరగతి,బీద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో వివిధ వస్తువులపై జీఎస్టి తగ్గించడాని హర్షిస్తూ నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈసందర్భంగా మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్రమోదీ పేద బడుగు బలహీన మధ్యతరగతి వర్గాలకు న్యాయం చేయాలని ఉద్దేశ్యంతో వివిధ ఎలక్ట్రానిక్ వస్తువులు, నిత్యావసర వస్తువులు, జీవితబీమా, ఆరోగ్యబీమా,వ్యవసాయ పనిమొట్లు, ట్రాక్టర్లు, ఇతరత్ర వస్తువులపై జిఎస్టి తగ్గించడం హర్షించదగ్గ పరిణామం అన్నారు,,,
బీజేపీ సీనియర్ నాయకులు కడారి అశోక్ రావు మాట్లాడుతూ ,కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు నిత్యవసర వస్తువులపై జిఎస్టి విధించి ప్రజలపైభారం మోపారని, కానీ నరేంద్రమోదీ బీజేపీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సౌదరి మహేందర్ యాదవ్, కొమ్ము తిరుపతి యాదవ్,మిట్టపల్లి ప్రవీణ్ కుమార్,లంక శంకర్, కామని రాజేంద్రప్రసాద్, చాతరాజు రమేష్,ఎల్లేంకి రాజు,యెగోళపు శ్రీనివాస్,కొల్లూరి సంతోష్ కుమార్,ఉషణ అన్వేష్ యాదవ్, భూసరపు సంపత్, చిట్టవేని సదయ్య, గుడ్ల వెంకటేష్,గజాబీఎంకర్ పవన్, ఐలవెన తిరుపతి,మల్కా భాగ్యలక్ష్మి, మటూరి లత,మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిశుభ్రతపై అవగాహన...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5 ( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామంలో ప్రతి ఇల్లు తిరిగి తిరిగి గ్రామ ప్రజలకు కొన్ని వ్యాధులుజ్వరం,దగ్గు,జలుబు,మలేరియా,టైఫాయిడ్,లాంటి వ్యాధులపై



అవగాహన కల్పించా రు.అలాగే ప్రతి ఇంటి దగ్గర ప్రతి నిత్యం నీటి నిల్వ 3 రోజులు లేదా 4 రోజులు ఉంచకూడదు అని ఆమె చెప్పారు. అట్టి ఉంచినట్లు అవుతే నీటి లోపల మన కంటికి కనిపించని క్రిములు ఉంటాయని తెలియపరిచారు. మరియు ప్రతి ఇండ్లలో కూలర్లు కూడా ఈ మధ్యకాలంలో చాలా ఉన్నాయి ఆ కూలర్లలో కూరగాయలు 3 రోజులు 5 రోజులు7 రోజుల వరకు అట్లే ఉంచుతున్నారు. మరి వాటిని వండుకొని తింటున్నారు. అట్లా తినడం వల్ల వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని ఆమె అన్నారు.ప్రతి ఒక్కరూ ఈ విషయం గుర్తుపెట్టుకోవాల్సింది మన ఇంటి ముందర ఇంటి వెనక శుభ్రంగా జాగ్రత్తలు పాటిస్తేనే ప్రతి ఒక్కరు ఆరోగ్యమే మహాభాగ్యం ప్రతి ఒక్కరు పాటించాలి అన్నారు

## గణనాథుడు పూజ సందర్భంగా... భజనలు...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5 ( ప్రజా గొంతుక ) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోని పల్లి గ్రామంలో గణనాథుడు పూజకు ప్రత్యేక భజనలు ఏర్పాటు చేయించారు. అలాగే ప్రతి సంవత్సరం సాంస్కృతి సంప్రదాయాలతో భక్తి శ్రద్ధలతో గణనాథుని దీవెనలు మా గ్రామంలో ఉండే రైతులకు విద్యావంతులకు పాడి పశువులకు ప్రతి జీవులకు కూడా ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఆరోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని ఆ గణనాథుని భక్తి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరారు. అలాగే భజన బృందా సభ్యులకు సన్మాన కార్యక్రమం మరియు బహుమతులు అందజేసిన వారిలో స్వయంభు శ్రీకృష్ణ స్వామి అర్చకులు పాండురంగ స్వామి, హర్మాన్ లిస్టు గిర్నిజయన్న, శేషన్న గారి సత్యన్నా, గుడిసె శేఖర్,గౌళ్ళ రఘుపతులు, కోతి కృష్ణ, సాబెన్న,బంట్రోతు కృష్ణయ్య, కొత్త బాయి లవన్న ,దాసరి కృష్ణయ్య, రోగెప్ప రాజు,బెల్లం రవి, డీలర్ సత్యనారా యణ,ఉరుకుంది రాధాకృష్ణ, మల్లన్న గోపాల్,ఉత్త నూరు కృష్ణయ్య, జంగం రామకృష్ణ,చిన్న బజారి నాగరాజ్, దరఖాస్తు కుశల అన్న, పోతుల హరి,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మరియు నేడు గణనాథుని దగ్గర అన్నదాన కార్యక్రమం ఉంటుందని గణనాథ భక్తులు తెలియజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం6 సెప్టెంబర్ 2025



# ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు సుల్తానాబాద్ పట్టణంలోని మాజీ ఎంపిటిసి సభ్యులు పెద్దపల్లి ఆవోపా జిల్లా సెక్రెటరీ పల్లా సురేష్ నివాసంలో శుక్రవారం గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు గట్టు కిరణ్ కుమార్ - విద్య , మాడిశెట్టి ఆశాలత , సముద్రాల ప్రవీణ్ కుమార్ ల కు శాల్వాలు కప్పి ఘనంగా సన్మానించారు .అవోపా సుల్తానాబాద్ అధ్యక్షులు కొమురవెల్లి కాశీపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆవోప రాష్ట్ర నాయకులు అల్లెంకి లింగమూర్తి , అవోపా సుల్తానాబాద్ సెక్రటరీ రామిడి రవీందర్ , క్యాషియర్ కొమురవెల్లి శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ , పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘ మాజీ అధ్యక్షురాలు వల్ల అపర్ణ పలువురు పాల్గొన్నారు..



# సర్వేపల్లి రాధాకృష్ణన్. జయంతి

కార్యక్రమం లో పాల్గొన్న. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.

సత్తుపల్లి సెప్టెంబర్ 5 ప్రజా గొంతుక న్యూస్ :సత్తుపల్లి పట్టణం. మున్సిపల్ ఆఫీస్ ఎదురుగ మెయిన్ రోడ్ లో, సత్తుపల్లి పట్టణం. అధ్యాపకుడి నుండి భారత రాష్ట్ర పతిగా ఉన్నత శిఖరాలను అధిరోహించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. జయంతి సందర్భంగా, డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ, ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఎందుకు జరుపుకుంటారు.ఒక చారిత్రక అవలోకనం,ఉపాధ్యాయులు అర్హత కలిగిన వ్యక్తులు, వారు ఎంతో గౌరవించబడతారు. మరియు వారు కలిగి ఉన్న జ్ఞానం మరియు అభ్యాసకులకు అందించే జ్ఞానం కోసం ఎదురుచూస్తారు సమాజాన్ని రూపొందిస్తారు. వారు వ్యక్తిగత మరియు వృత్తి జీవితంలో రాణించడానికి అవసరమైన లక్షణాలు మరియు నైపుణ్యాలతో భవిష్యత్ తరాలను పెంచుతారు. ఒక వ్యక్తిని మార్చే అపారమైన శక్తిని కలిగి ఉన్న సమాచార సంపదను, లేదా జ్ఞానాన్ని పంపిణీ చేసే వారి చర్యలు క్రమంగా ప్రపంచం స్మారక దినానికి అర్హమైనవి. ఆ రోజునే ఉపాధ్యాయ దినోత్సవం,అని పిలుస్తారు.ఈ వ్యాసం ఉపాధ్యాయ దినోత్సవ చరిత్ర మరియు దాని ప్రాముఖ్యతను వివరిస్తుంది.

# సామాజిక బాధ్యత కలిగిన ఉపాధ్యాయులు ఆదర్శం



కామారెడ్డి ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ పరంజ్యోతి కల్కి ఆలయంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో ఉపాధ్యాయులుగా సమర్థవంతంగా బాధ్యతలను నిర్వర్తించడమే కాకుండా నీలాదిమందికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ నేటి సమాజంలో ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతను కలిగి ఉండే విధంగా ఆదర్శంగా నిలిచిన కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు,గౌరవాధ్యక్షులు డాక్టర్ వేదప్రకాశ్,అధ్యక్షులు జమీల్ హైమద్,ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ,జలిగామ శ్రీకాంత్ లను సన్మానించడం జరిగింది. ప్రతి ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతను కలిగి ఉండి సామాజిక సమస్యల పైన విద్యార్థులలో చైతన్యం కల్పించి సమసమాజ స్థాపనకు పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు దేశ భవిష్యత్తు తరగతి గదిలోని ఉపాధ్యాయుడు చేతుల్లోనే ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంప ప్రసాద్,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ లు పాల్గొనడం జరిగింది.

## అంగరంగ వైభవంగా ఆట పాటలతో

# విఘ్నేశ్వరుడి నిమజ్జనం



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రములో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేడు గణపతి శోభాయాత్ర ఆర్యవైశ్య సోదర సోదరీమణుల ఆట పాటలతో అంగరంగ వైభవంగా నెక్కొండ పురవీధులో ఊరేగింపుగా స్వామివారు బయలుదేరి నిమజ్జన కార్యక్రమం చేశారు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దొడ్డ విజయ్ , కోశాధికారి కొలిచేటి బిక్షపతి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఎసిఎస్ చైర్మన్ మారము రాము , నారాయణరావు నెక్కొండ మండల ఆర్యవైశ్య కిరాణా సంఘం అధ్యక్షులు, తాటి పెల్లి శివ , దొడ్డ నగేష్ , తాళ్లూరి లక్ష్మయ్య , నంగునూరు శివయ్య , నంగులూరి భాస్కర్ రావు, గోరంట్ల వెంకట్ నారాయణ , చిదురాల వెంకట్ నారాయణ, ప్రమోద్ , కృష్ణమూర్తి , పాల్గొన్నారు



## అన్నదానానికి దాతగా నిలిచిన మర్రిగూడెం

# మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):నల్లగొండ జిల్లా, మర్రిగూడ మండలం, శివన్నగూడెం గ్రామంలో శ్రీ వినాయక ఉద్యోగ కమిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇందిరా నగర్ కాలనీలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో, మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్ అన్నదానం దాతగా నిలిచి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అనంత రాజుగౌడ్ మాట్లాడుతూ "వినాయకుడి పండుగ చిన్నారులకు, యువతకు, పెద్దలకు, భక్తులకు ఎంతో ఆనందాన్ని, ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగించడమే కాకుండా ధైర్యాన్ని, భక్తి మార్గాన్ని చూపిస్తుందని అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శివన్నగూడెం మాజీ సర్పంచ్ సబితా యాదగిరి రెడ్డి, సిద్ధగోని వెంకటేష్ గౌడ్, మర్రిగూడ ఆంధ్రప్రభ రిపోర్టర్ కొంపెల్లి నాగరాజ్, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు భారీగా పాల్గొని అన్నదానాన్ని విజయవంతం చేశారు.

# గౌడ్స్ బజార్ లో 1 లక్ష ఒక వెయ్యి పలికిన గణపతి లడ్డు



ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 5) సూర్యాపేట: గణపతి నవరాత్రుల సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 37 వార్డు గౌడ్స్ బజార్ లో గణేష్ ఉత్సవ కమిటీ 24వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం లడ్డు శుక్రవారం రాపర్తి రాములు గౌడ్ 1లక్షా ఒక వెయ్యి రూపాయలకు వేలం పాట ద్వారా దక్కించుకున్నారు. ఈ సందర్భముగా రాపర్తి రాములు గౌడ్ మాట్లాడుతూ గణపతి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన లడ్డును దక్కించుకోవడం సంతోషం గా ఉన్నది అని తెలిపారు.ఆ స్వామి ప్రజలందరినీ చల్లగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు రాచకొండ వెంకన్న, ఏలుగూరి వెంకటేశ్వర్లు, ఎల్లూరి సైదులు, రాచకొండ నరేష్, సంతేనపల్లి వెంకన్న, వేల్పూరి నాగేందర్ నర్సింగ్ కిరణ్ తదితరులు ఉన్నారు.



# సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు. పాల్గొన్న ఎమ్మెల్యే.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి రిపోర్టర్/ నూక రాందాసు
స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని అమర్ నగర్ చౌరస్తా వద్ద గల సర్వేపల్లి విగ్రహానికి ఉపాధ్యాయులు, స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు .అనంతరం పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్ లో పెద్దపల్లి రెసిడెన్షియల్ టీచర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ గారి గొప్పతనాన్ని వివరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి , ఉపాధ్యాయులకు అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రజలకు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. తదుపరి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెసిడెన్షియల్ టీచర్స్ సంఘం సభ్యులు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# పోతుగంటి వీరాచారికి రాష్ట్రస్థాయి మదర్ థెరీసా మెమోరియల్ అవార్డ్




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: పట్టణంలోని శాంతినగర్ బెస్తత చర్చి ఆవరణలో లో మానవతవాది నోబెల్ శాంతి పురస్కార గ్రహీత మదర్ థెరిసా వర్ధంతిని పురస్కరించుకొని, వివిధ రంగాలలో నిష్ణాతులైన సమాజ సేవకులను గుర్తించి సన్మానించారు . ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణానికి చెందిన న్యూ లైఫ్ స్వచ్ఛంద సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కవి, రచయిత,సామాజిక కార్యకర్త సాహితీరత్న, డాక్టర్ పోతుగంటి వీరాచారిని బెస్తత ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ దుర్గం ప్రభాకర్, కరుణశ్రీ , పాస్టర్లు సాల్మన్ రాజ్ చేతుల మీదుగా శాలువతో,మెమోటో ప్రశంస పత్రంతో శుక్రవారం ఘనంగా మదర్ థెరిస్సా అవార్డు తో సత్కరించారు. ఈ కార్యక్రమానికి జలగం జేమ్స్, యాకూబ్, డేవిడ్ నాయక్, వలపట్ల దయానంద్ మరియు స్వచ్ఛంద సంస్థల అధ్యక్ష కార్యదర్శులు జిల్లాలోని పాస్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతుగంటి వీరాచారి మాట్లాడుతూ ఈ పురస్కారంతో మరింత బాధ్యత పెరిగిందని మరెన్నో సేవా కార్యక్రమాలు పాల్గొంటానని,పురస్కారాన్ని అందజేసిన బెస్తత ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ దుర్గం ప్రభాకర్, కరుణ శ్రీ, మీసాల సైదులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీరాచారిని కవి మిత్రులు,బంధు మిత్రులు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అభినందించారు.

## గాయత్రి పబ్లిక్ స్కూల్ లో

# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.




వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 05 సెప్టెంబర్ 2025.మహబూబాబాద్ జిల్లా , కొత్తగూడ మండలం , సాదిరెడ్డిపల్లి గ్రామంలో గల గాయత్రి పబ్లిక్ స్కూల్ లో , ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు వి. విష్ణు బాబు మాట్లాడుతూ, విద్యార్థులకు గురువు జ్ఞానాన్ని పంచుతూ, మార్గనిర్దేశం చేస్తూ, అనుభవాలను సూచనలుగా చెబుతూ, నైతిక అభివృద్ధి చెందేలా సహాయపడే ఆదర్శ వ్యక్తి ఉపాధ్యాయుడని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మంచి విలువలు నేర్పాలని, భవిష్య తరాలకు ఆదర్శంగా విద్యార్థులను తయారు చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఉపాధ్యాయులు ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో తమ వంతు కృషి చేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వి . విష్ణు బాబు , ఉపాధ్యాయులు బి. అమర్ రాజ్ , ఎం . ప్రియాంక , సిహెచ్ . మమత మరియు ఎం . దేవేందర్ , ఎం . కృష్ణ , వి. నర్సమ్మ , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 5)సూర్యాపేట: గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులపాటు నిర్విఘ్నంగా పూజలు అందుకున్న వినాయకుని నిమజ్జనం వేడుకలను శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.విద్యానగర్ లోని మధు ట్రావెల్స్ సమీపంలో మధు ట్రావెల్స్ ఓనర్స్ కమ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల 8వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణేష్ నిమజ్జనం సందర్భంగా మధు ట్రావెల్స్ చల్లా మధు శాంతిప్రియ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగల వల్ల భక్తి భావం పెంపొందుతుందని అన్నారు.ఆదిదేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి మంచి జరగాలని ఆకాంక్షించారు. అంతకుముందు నిర్వహించిన స్వామి వారి లడ్డు వేలం పాటలో ధరావత్ శివ రూ.21,116కు స్వామి వారి లడ్డూను దక్కించుకున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# గురువులకు ఘన సన్మానం



షాద్‌నగర్, సెప్టెంబర్ 5 (ప్రజా గొంతుక )ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శాద్‌నగర్ సాయిరాజా ఫంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ స్టార్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం నిర్వహించారు.కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఎం. రామచంద్రయ్య, పీఎం జెఎఫ్ మంచిరేవుల సాయి కృష్ణ, మాజీ రీజినల్ చైర్మన్ జి. నారాయణ, సహాయ కార్యదర్శి మల్చం మురళి, లయన్ మెంబర్స్ సుగురు నరసింహారావు, కే. నరేందర్ తదితరులు పాల్గొన్నారు.సన్మానం పొందిన ఉపాధ్యాయులు:ఆనంద్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి సత్యం, బి. శంకర్, నాగిళ్ల వెంకట్, రమేష్, తిరుపతయ్య, యాదయ్య, గణేష్, నర్సింలు, నటరాజ్, రాజ్యలక్ష్మి, గుబ్బ స్వామి, గుబ్బ పద్మ, సి. నర్సింలు.ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం : అధ్యక్షులు రామచంద్రయ్య,క్లబ్ అధ్యక్షులు ఎం. రామచంద్రయ్య మాట్లాడుతూ "గురువులే సమాజానికి దారిదీపం. విద్యార్థులను సన్మార్గంలో నడిపించి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే. అలాంటి గురువులను సన్మానించడం మా లయన్స్ క్లబ్‌కు గౌరవంగా భావిస్తున్నాం" అని పేర్కొన్నారు.విద్యార్థుల విజయమే మా గౌరవం : నాగిళ్ల వెంకట్,సన్మానం పొందిన ఉపాధ్యాయుల్లో ఒకరైన నాగిళ్ల వెంకట్ మాట్లాడుతూ "సమాజ అభివృద్ధి కోసం కృషి చేసే ప్రతి ఉపాధ్యాయుడి వెనుక విద్యార్థుల విజయమే ప్రేరణగా ఉంటుంది. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడం మా కష్టం ఫలించినట్టే" అని తెలిపారు.

# సత్యహరిశ్చంద్రులైతే మూడోసారి గెలిచేవాళ్లు.

### అవినీతి, అక్రమాలు ప్రజలకు బాగా తెలుసు   కాంగ్రెస్ నేతల మీడియా సమావేశం



షాద్‌నగర్, సెప్టెంబర్ 5 (ప్రజా గొంతుక:మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వ్యాఖ్యలపై షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. "మా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాళేశ్వరం అవినీతి, గత పదేళ్ల బీఆర్ఎస్ అక్రమాలపై మాట్లాడితే.. అంజయ్య యాదవ్ ఎందుకు ఉలిక్కిపడుతున్నారు..? గుమ్మడికాయల దొంగ పేరు వినగానే భుజాలు తడుముకోవడం ఎందుకు..?" అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు.శుక్రవారం పట్టణంలో జరిగిన మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గిరిజన కోఆర్డినేటర్ రఘునాయక్, సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, పార్లమెంటరీ నాయకులు పురుషోత్తం రెడ్డి, అగ్గనూర్ బస్వం, చంద్రశేఖర్, సత్యనారాయణ రెడ్డి, క్యూ సెట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ'తండ్రికి వంద ఎకరాల భూమి ఉందని చెబుతున్న అంజయ్య యాదవ్ గారు.. భూసంస్కరణల చట్టం ప్రకారం పేదలకు ఎందుకు పంచలేదు..? పటేల్‌పట్వారీ చేసిన వారికి ఇది తెలీదా..? కాళేశ్వరం అవినీతి గురించి మాట్లాడితే మీ ఆస్తుల కథ ఎందుకు మొదలవుతోంది..? మీ కుమారుల వ్యాపారం గురించి మేమెప్పుడైనా ప్రశ్నించామా..? మీరే మీడియా ముందు ఎందుకు చెబుతున్నారు..?" అని ప్రశ్నించారు."ఏ విచారణకైనా మేము రెడీ..!"నాయకులు స్పష్టంగా ప్రకటిస్తూ "సిబిఐ, ఏసీబీ విచారణలు రావాలని అసెంబ్లీలోతీర్మానం చేసినది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా..? కానీ మా ప్రభుత్వం అయితే పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. ఎవరైనా ఎప్పుడైనా విచారణ జరపొచ్చు. మాకు ఎలాంటి భయం లేదు. మా ఎమ్మెల్యే అఫిడవిట్లలో ఉన్నదే నిజం. సమయం వచ్చినప్పుడు ఎవరి ఆస్తులు ఎలా ఉన్నాయో అన్నీ బయటపడతాయి" అని హెచ్చరించారు."సుద్ధపూసలు, సత్యహరిశ్చంద్రులైతే మూడోసారి గెలిచేవాళు ..!"నాయకులు ఎద్దేవా చేస్తూ "ప్రజలకు ఎవరు నిజాయితీ గలవారో, ఎవరు అవినీతి కర్రపట్టినవారో బాగా తెలుసు. పనులు మంజూరు చేయడం వేరు, వాటికి బడ్జెట్ కేటాయించడం వేరు, ప్రారంభించడం వేరు. 10 ఏళ్లలో ప్రజలకు మోసమే చేశారు. మీరు నిజంగానే సుద్ధపూసలు, సత్యహరిశ్చంద్రులైతే మూడోసారి ప్రజలు గెలిపించే వారు కదా..!" అని వ్యాఖ్యానించారు.'షాద్‌నగర్ ప్రజలకు శంకర్ ఎమ్మెల్యేగా రావడం అదృష్టం'"మా నియోజకవర్గానికి వీర్లపల్లి శంకర్ లాంటి ఎమ్మెల్యే రావడం ప్రజల అదృష్టం. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఆయన ముందుంటారు. మీ ఆస్తులు, మా ఆస్తులపై చర్చ ఎప్పుడైనా జరగొచ్చు. కానీ నిజం ఎప్పటికీ వెలుగులోకి వస్తుంది" అని నర్మగర్భంగా హెచ్చరించారు.

# 60 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలి




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్60 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు పదివేలు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని  సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున చౌటుప్పల్ లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం  పట్టణ మరియు మండల 5వ మహాసభ స్థానిక సి ఐ టి యు కార్యాలయంలో జరిగింది.ఈ మహాసభకు బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ పెడరేషన్  జిల్లా అధ్యక్షులు గొరిగే సోములు తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై కల్లూరి మల్లేశం మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు కేటాయించిన 6వేల కోట్ల రూపాయలను వెంటనే వెల్ఫేర్ బోర్డు కు జమ చేయాలని, 11 రకాల సంక్షేమ ఫలాలను కార్మికులకు సక్రమంగా అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రావాల్సిన ప్రమాద బీమా లను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెబుతున్నారని దీని మూలంగా ప్రైవేటు దళారీలను పెంచి పోషించడం జరుగుతుందని దిన్ని రద్దు చేసి ప్రభుత్వం ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. సి.ఎస్.సి అనే హెల్త్ కంపెనీకి భవన నిర్మాణ కార్మికుల ఆరోగ్య పరీక్షల కోసం  ఒక్కరికి 3300 రూపాయలు ఇస్తున్నారని ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో  464 కోట్ల రూపాయలు దోచుకున్నారని విమర్శించారు. సంక్షేమ బోర్డులో దరఖాస్తు చేసిన వారికి ప్రాథమిక విచారణ చేసి గుర్తింపు కార్డును ప్రతి ఒక్క కార్మికుడికి ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు అడ్డాలు ఏర్పాటు చేసి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, మహిళా కార్మికుల పై జరిగే లైంగిక వేధింపులు అరికట్టాలని కనీస కూలీకి కనీస వేతనం కల్పించాలని వెల్ఫేర్ బోర్డులో దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో క్లెయిమ్ లు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.కళకుంట్ల శివ అధ్యక్షతన జరిగిన ఈ మహా సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యండి పాషా,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు,సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు ఆదిమూలం. నందీశ్వర్, బత్తుల దాసు , భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు గుణమోని రాములు, మండల అధ్యక్షులు  చీమకండ్ల శ్రీరాములు ,నాయకులు నెల్లికంటి నరసింహ ,తెగుళ్ల రమేష్, దౌడి యాదగిరి , బందెల ఈశ్వర్,తగరం ఎల్లయ్య, జజూల బిక్షపతి , గడగోటి జంగయ్య, బాతరాజు రమేష్,గజ్జెల రాజు, తిగుళ్ళ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్రమోడీ. చిత్రపటానికి పాలాభిషేకం






:సత్తుపల్లి. సెప్టెంబర్ 5, ప్రజా గొంతుక న్యూస్:కేంద్రంలోని నరేంద్ర మోడీ.ప్రభుత్వం దేశ ప్రజలకు,జి ఎస్.టీ. విషయంలో తీపి కబురు అందించిన సందర్భంగా  సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు బాణోతు విజయ్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలోని బోస్ బొమ్మ సెంటర్లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన  ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు  ఈవి రమేష్. మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ. పేద ప్రజలకు, మధ్యతరగతి ప్రజలకు  తీపి కబురు అందించిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాజీ మట్ట ప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగస్వామి, పరసా రాంబాబు, మాజీ మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మంద శివ యాదవ్, వేంసూర్ మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి, మాదిరాజ్ శ్రీనివాస్, మెరుగు శేషగిరిరావు, లక్ష్మీ, శారద,సత్యవతి,దుర్గా రాణి, సాయి వర్ధన్, బండి ఆంజనేయులు, ఆచంటి సుబ్రహ్మణ్యం, నాగరాజు,గణేష్, కార్తీక్ యాదవ్,సాయి,పాకనాటి హరిబాబు. పాల్గొన్నారు.

# ప్రవాసీయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి. మంత్రి జీ.వివేక్



ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి రిపోర్టర్/నూక రాందాసు తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ శుక్రవారం రోజున దుబాయ్‌లో మీడియా ప్రతినిధులు ప్రవాసీయులను ఉద్దేశించి మాట్లాడారు.మంత్రి మాట్లాడుతూ, గల్ఫ్ దేశాలు తెలంగాణ ప్రజలకు ఉపాధి కల్పించే కల్పతరువు లాంటివని పేర్కొన్నారు. రాష్ట్రం వెలుపల పనిచేస్తున్న వారిలో అత్యధికులు గల్ఫ్ దేశాలలోనే ఉపాధి పొందుతున్నారని వివరించారు.ప్రభుత్వం ప్రవాసీయుల సంక్షేమానికి కృతనిశ్చయంతో కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని అంశాలను వెల్లడించారు.గల్ఫ్ దేశాలలో మరణించిన ప్రవాసీయుల కుటుంబాలకు ప్రభుత్వం ?5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోంది. ప్రవాస కార్మికుల సంక్షేమం కోసం కొత్త పథకాలు త్వరలో ప్రకటించనున్నామని తెలిపారు. యువతలో నైపుణ్యాలు పెంచడం, ఉపాధి అవకాశాలను విస్తరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. త్వరలోనే అధికార ప్రతినిధులతో కలిసి గల్ఫ్ దేశాల పర్యటన చేపడతానని మంత్రి తెలిపారు.అంతకుముందు, దుబాయ్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నారై సెల్ కన్వీనర్ ఎస్.వి. రెడ్డి నేతృత్వంలో పలువురు  మంత్రిని కలసి, గల్ఫ్ దేశాలలోని తెలంగాణ ప్రవాసీయులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.ఈ సందర్భంలో మంత్రి మాట్లాడుతూ, అసంఘటిత రంగం,గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విప్లవాత్మక చర్యలు చేపట్టిందని తెలిపారు. అలాగే నిర్మాణ రంగ కార్మికులందరికీ ఆరోగ్య పరీక్షలు, ఇతర సంక్షేమ పథకాలపై ప్రచారం గల్ఫ్ దేశాలలో కూడా విస్తరించాలని సూచించారు.

# ఎల్‌ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ సెప్టెంబర్ 5 ప్రజా గొంతుక వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన ఊదరి దశరథ  అనారోగ్యంతో హైదరాబాద్.నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఆదివారం రోజున వైద్య ఖర్చుల నిమిత్తం భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి.ఎల్‌ఓసి చెక్కు 2.25.000.ను అందజేశారు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజారోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉందని అన్నారు

# ముస్లిం యువత రక్తదానానికి ముందుకురావడంఅభినందనీయం.




కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మదీనా మసీదులో మర్కజి మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విలాద్ కమిటీ నిర్వాహకులు అన్వర్,ఐవి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు మాట్లాడుతూ మర్కజి మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో గడిచిన ఐదు సంవత్సరాల నుండి 650 యూనిట్ల రక్తాన్ని సేకరించి ముస్లిం యువత మహమ్మద్ ప్రవక్త బోధించిన సేవా న్యాయం ధర్మం సామాజిక బాధ్యత విషయాలను అనుసరిస్తున్నారు అనడానికి ఈ రక్తదాన శిబిరాలే నిదర్శనం అని అన్నారు.తోటి వారికి సహాయం చేయాలన్న ఆశయంతో రక్తదానానికి ముందుకు వస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రక్తదాతలందరినీ అభినందించడం జరిగింది.రక్తదాన శిబిరాన్ని ప్రతి సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు ఖదీర్ సమీర్ మర్కజి మిలాద్ కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.రక్తదాతలకు కామారెడ్డి పట్టణ సిఐ నరహరి, ట్రాఫిక్ ఎస్సై మహేష్,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్,ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్,ముస్లిం మత పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం6 సెప్టెంబర్ 2025



## సన్మాన సభను విజయవంతం చేయాలి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: టిపిటిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్థానిక హైటెక్ బస్టాండు వెనుక యుటిఎఫ్ కార్యాలయంలో నేడు జరిగే జిల్లాస్థాయి ప్రైవేట్ టీచర్స్%-%లెక్చరర్స్ గౌరవ సన్మాన సభ ను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు జె, నరసింహారావు పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలో శుక్రవారం స్థానిక జీవి వివేకవాణి పాఠశాలలో కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో 20 నుంచి 40 సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి గౌరవ సన్మానం చేయడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను స్మరించుకోవడం, వారిని సత్కరించడం సమాజం బాధ్యత అని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నరసింహారావు కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎల్ఎఫ్ జిల్లా నాయకులు ఎస్, నరసయ్య, సంతోష్. విజయలక్ష్మి, నారయణ వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## వినాయకుడి లడ్డుని దక్కించుకున్న గుర్రం ప్రసాద్ రెడ్డి మాధురి దంపతులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల్ మండలం కోయిలగూడెం గ్రామంలో సీతారామ దేవాలయ ఆవరణలో ప్రతిష్టించిన నాయకుడి వద్ద ఈరోజు లడ్డు వేలంపాటలో గుర్రం ప్రసాద్ రెడ్డి మాధురి దంపతులు 1,72,000 రూపాయలు తో వినాయకుడిని వేలం పాట పాడి దక్కించుకున్నారు. అలాగే వినాయకుడు మీద ఉన్న శాలువా గడ్డం నరసింహా నాగమణి శాలువాను వేలంపాటలో 32,000 రూపాయలు పాట పాడి తీసుకున్నారు లడ్డు వేలం పాట పాడిన ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రామాలయం వద్ద ప్రశ్నించిన వినాయకుడి వద్ద ప్రతిరోజు నిష్ఠ నియమాలతో పూజలు జరపడం వలన ఆ లడ్డుకు ఆదరణ ఎక్కువగా ఉంటుందని అందువల్ల వేలంలో ఎక్కువ పాట పాడి తీసుకున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాచర్ల కృష్ణ గడ్డం నరసింహ మాచర్ల సంతోష్ కుమార్ గుర్రం రాజు రెడ్డి కుంట్ల వినయ్ కుమార్ రెడ్డి మాచర్ల సంతోష్ కుమార్ రెడ్డి సుదర్శన్ న్ తదితరులు పాల్గొన్నారు



## బాల కార్మిక వ్యవస్థ పై అవగాహన...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ కుమార్ గారి ఆదేశాల మేరకు పౌర సంబంధల శాఖ అధికారి.. అర్ఫుద్దీన్ గారి ఆధ్వర్యంలో బాల కార్మిక నిర్మూలన వ్యవస్థపై తెలంగాణ సాం స్కృతి సారధి ఉద్యోగులు తమ ఆటపా ట మాటలతో కేడిదొడ్డి మండలం ఉమి త్యాల గ్రామంలో నిన్న ప్రజలకు తల్లిదం డ్రులకు రైతులకు విద్యార్థులకు బాల కార్మిక నిర్మూలన చట్టంపై అవగాహన కల్పించారు. ఎవరైనా పిల్లలను పత్తి చేలలో పెట్టుకుంటే వారిపై అనగా ఆ రైతులపై క్రిమినల్ కేసులు బాల కార్మిక నిర్మూలన చట్టం కింద కేసులు నమోద యితాయని తెలియజేశారు.పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులు ఆలోచించాలని మంచిగా చదువుకోవాలని కళాజాత బృందం ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పాల్గొన్నారు.కళాకారులు కేశవులు హజరత్ కృష్ణ భూపతి పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరపాలి



వలిగొండ సెప్టెంబర్ 5 ప్రజా గొంతుకవలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి శుక్రవారం గణేష్ మండపాలను సందర్శించి ఘనంగా పూజలు నిర్వహించారు గ్రామంలో ఉన్న ప్రతి గణేష్ ఉత్సవ కమిటీలకు మొత్తం 40 వేల రూపాయలు విరాళం అందజేశారు ఈ సందర్భంగా వాకిటి అనంతరెడ్డి మాట్లాడుతూ గణేష్ నిమజ్జమును శాంతియుతంగా ప్రశాంతంగా జరపాలని నిర్వాహకులకు సూచించారు ఈ కార్యక్రమంలో బుర్ర నరసింహ చెమ్మయ్య సత్తిరెడ్డి నరేష్ లక్ష్మణ్ బుర్ర శీను బుర్ర శ్రీకర్ బుర్ర మల్లేశం అచ్చయ్య పోలేపాక నరసింహ వేముల ఎట్టయ్య నల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




## కుటుంబ కలహాలు.. వ్యక్తి ఆత్మహత్యాయత్నం కాపాడిన మద్దూరు పోలీసులు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:05:: మద్దూరు న్యూస్:: సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, రేబర్తి గ్రామానికి చెందిన ఎర్ర బచ్చుల రాజు, కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది, శుక్రవారం నాడు ఇంటి నుండి బయలుదేరి, అతని కుమారుడైన ఎర్ర బచ్చుల శ్రీకాంత్ కి ఫోన్ చేసి చనిపోతున్నానంటు చెప్పి ఫోన్ కట్ చెయ్యడంతో, అనంతరం శ్రీకాంత్ అతని తండ్రికి పలుమార్లు ఫోన్ చేసినప్పటికి స్పందించకపోవడంతో, 100 కి డయల్ చేసి విషయం తెలియజేశాడు. ఆత్మహత్యయత్నం చేసుకోవడానికి యత్నించగా, సమాచారం అందుకున్న మద్దూరు పోలీస్ స్టేషన్ బ్లూ కోర్ట్ సిబ్బంది నాగరాజు,బాబు మరియు ఎస్.ఐ షేక్ మహబూబ్, స్పందించి వెంటనే శ్రీకాంత్ దగ్గరి నుండి అతని తండ్రి రాజు ఫోన్ నెంబర్ తీసుకొని, ఐటీ కోర్ సిద్దిపేట సిబ్బంది సహాయంతో లొకేషన్ ట్రాక్ చేయ్యగా, ఆ లొకేషన్ కుటిగల్ గ్రామ శివారులో అడవి ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు, అనంతరం సంఘటన స్థలానికి చేరుకుని, ఆత్మహత్యయత్నానికి పాల్పడిన రాజుని ప్రాణాలతో కాపాడి, అతనికి సర్ది చెప్పి వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై షేక్ మహబూబ్ తెలియజేశారు.

## రోస్టర్ విధానంతో మాలలకు తీవ్ర అన్యాయం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం, మాలలకు, దాని అనుబంధ కులాలకు తీవ్ర అన్యాయం చేస్తున్న రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలని, జీవో 99 ని వెంటనే రద్దు చేసి,రోస్టర్ పాయింట్ 22 నుండి 16 కి తగ్గించాలని, జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్ రావు,జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మాలలకు తీవ్ర అన్యాయం చేస్తున్న రోస్టర్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు, 99 జీవో ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రాలలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను ముట్టడించాలని కోరుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల నేపథ్యంలో జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రకృతి ఆశ్రమంలో శుక్రవారం పాల్వంచ పట్టణ అధ్యక్షులు ధారా చిరంజీవి అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు,జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ,రోస్టర్ విధానంతో మాల దాని అనుబంధ కులాల విద్యార్థులకు విద్యా, ఉద్యోగ సీట్లలో తీవ్ర అన్యాయం జరుగుతుందని,.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు నాయకులు పల్లంటి రమేష్,కూరపాటి దాసు,మద్దేటి జయమ్మ, ఎల్ఐసి ఈశ్వరయ్య, బర్ల వెంకటరత్నం,మెల్లం పురుషోత్తం,దాసరి లిఖిత్,ఉండి గాంధీ,మాధవ్ సాయి భరత్ తదితరులు పాల్గొన్నారు.




## గణేష్ నిమజ్జనికి విరాళం 5000 రూ:లు, అందజేసినపగిళ్ల రమేష్:

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో ప్రతిష్టించినటువంటి గణేష్ శోభయాత్రకు బీఆర్ఎస్ మండల నాయకుడు పగిళ్ల రమేష్ రూ.5 వేలు తన వంతు సహాయంగా, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నమనేని రవీందర్రావు అంబేద్కర్ యూత్ అసోసియేషన్ కి2000 రూ:లు ఆర్థిక సహాయం శుక్రవారం కమిటీ సభ్యులకు అందజేశారు.కమిటీ సభ్యులు కాలనీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లపంగి వినోద్ కుమార్,వెంకటేష్, మహేందర్,వెంకటేష్,రవి,యాదయ్య,శివకృష్ణ,లోకేష్,చరణ్,జంగయ్య,సిరిపంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయురాలు కానుగుల సత్యవతి కి ఘన సన్మానం




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్భువనగిరి శ్రీరామ్ మినీ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా చౌటుప్పల పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయురాలు కానుగుల సత్యవతి ని ఘనంగా సన్మానించనైనది. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు పూర్ణచంద్ర రాజు ప్రధాన కార్యదర్శి వెంకటేశం జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు , యాదాద్రి జిల్లా అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిన్నారుల చదువు బాధ్యతనేనుతీసుకుంటా....



గద్వాల పట్టణంలోని బాసు హనుమంతు నాయుడుగారి స్వగృహం నందు మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన రాముడు,సంధ్య దంపతులు మొన్న తాటికుంట రిజర్వాయర్లో చేపలు వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం అందరికి తెలిసిందే, అయితే,గ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు,చిన్నారుల లక్కీ యూకేజీ,చైతన్య 3వతరగతి భవిష్యత్తుపై గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు గారిని కలిశారు. ఈ సందర్భంగా చిన్నారుల చదువు బాధ్యత నేను తీసుకుంటానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

## పలు గణేష్ మండపాలను దర్శించుకున్న మాధురి పృధ్వీరాజ్,



ప్రజాన్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు సెప్టెంబర్ 5, పటాన్చెరు జిహెచ్ఎంసి డివిజన్ పరిధిలోని పలు వినాయక మండపాలను ఈరోజు సందర్శించిన బీఆర్ఎస్ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్ . ఉదయం అగ్రికల్చర్ మార్కెట్ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనాన్ని వడ్డించారు. అలాగే వర్తక సంఘం ఆధ్వర్యంలో గత 46 సంవత్సరాలుగా వినాయక ఉత్సవాలు జరుగుతున్నటువంటి మండపాన్ని సందర్శించడం జరిగింది.అనంతరం కాటి బస్తి, బండ్లగూడ, మరియు ఇతర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి భక్తులతో సమీక్షిస్తూ, కార్యక్రమాలలో భాగస్వామ్యం అయ్యారు.సాయంత్రం పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని గణేష్ గడ్డ ఆలయంలో జరిగినటువంటి పల్లకి సేవలో పాల్గొని భక్తులతో కలిసి స్వామివారి సేవలో భాగమయ్యారు.త్రిశూల్ సేన ఆధ్వర్యంలోజరుగుతున్నటువంటి నిమజ్జోత్సవ కార్యక్రమంలో భాగంగా నృత్యాలు కూచిపూడి నాట్యాలు చేసినటువంటి చిన్నారులను అభినందిస్తూ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.రాత్రి రుద్రారం గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమంలో తర్వాత పటాన్చెరువు పట్టణంలో వివిధ కాలనీలలో ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమాలలో అలాగే అంబేద్కర్ కాలనీలో ఏర్పాటు చేసినటువంటి ఏ.బీ.సీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగినటువంటి నిమజ్జనోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఘనంగా గణనాథుని నిమర్జనం కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి / రాజు

జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో గురువారం రోజునమల్లన్న యాదవ్ యువసేన ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపయ్యను తొమ్మిది రోజులపాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి నిమజ్జనా కార్యక్రమాన్ని పిల్లలు పెద్దలు డాన్సులతో కోలాటాలతో ఆటపాట భజన పాటలతో వినాయకుని గంగమ్మ ఒడిలోకినిమజ్జన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

# టీచర్స్ డే సందర్భంగా వారిని సత్కరించిన మాదిరి పృథ్వీరాజ్,



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిషోర్ పటాన్చెరు సెప్టెంబర్ 5,టీచర్స్ డే సందర్భంగా పటాన్‌చెరు సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించిన ఎండీర్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకులు మాదిరి పృథ్వీరాజ్ , లయన్స్ క్లబ్ పటాన్చెరువు ప్రెసిడెంట్ ప్రకాష్ రావు . విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమని గుర్తు చేస్తూ, వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే టీచర్స్ డే, ఉపాధ్యాయుల త్యాగం, అంకితభావం, సమాజానికి అందిస్తున్న విశేష సేవలను గుర్తు చేస్తుంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం పాఠాలు మాత్రమే కాకుండా జీవన మార్గదర్శకత్వం కూడా అందిస్తున్నారని, ఒక ఉపాధ్యాయుడు తీర్చిదిద్దే శిష్యుడు సమాజంలో మార్పుకు కారకుడవుతాడని పృథ్వీరాజ్ ప్రత్యేకంగా పేర్కొన్నారు.తరతరాలకు జ్ఞానాన్ని అందిస్తూ, విద్యార్థుల కలలను నిజం చేసే ఉపాధ్యాయులు నిజమైన శిల్పులు అని అభిప్రాయపడ్డారు. ఈ సత్కారం ద్వారా ఉపాధ్యాయుల కృషి పట్ల గౌరవం, కృతజ్ఞతను తెలియజేయడం తో పాటు, సమాజంలో విద్య ప్రాముఖ్యతను మరింతగా చాటిచెప్పినట్లైంది.



# మెరుగైన విద్యుత్ సరఫరాకు కృషి

శాద్‌నగర్, సెప్టెంబర్ 5 (ప్రజా గొంతుక):మండల ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు శ్రమిస్తున్నామని మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ తెలిపారు. నిర్దవెల్లి గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన విద్యుత్ లైన్, పాత విద్యుత్ వైర్ల స్థానంలో కొత్త విద్యుత్ వైర్ల మార్పిడి పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ, "ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో సమస్య పరిష్కారం కోసం 10 లక్షల నిధులు మంజూరు చేయించాం. గ్రామంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా కల్పించడానికి మా కృషి కొనసాగుతుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్త శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు దిద్దెల ముత్యాలు, మాజీ డిప్యూటీ సర్పంచ్ ఖాజా పాషా, దిద్దెల జంగయ్య, బడక మల్లయ్య, జానకి రాములు, అజిత్ ఖాన్, ఖాజా బాషా, మునీర్, ఫెరోజ్, పాల యాదయ్య, రఫిక్, జిలాని, కాంట్రాక్టర్ ధనుష్, లైన్మెన్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ లో తొమ్మిది లక్షల ఒక్క వెయ్యి రూపాయలు పలికిన లడ్డు..



ప్రజాగొంతుక//హత్నూర సెప్టెంబర్05//హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలో హిందు వాహిని యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకునికి నవరాత్రులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా గురు వారం సాయంత్రం జరిగిన నిమజ్జన కార్యక్రమం లో లడ్డు వేలంపాట పాడారు. ఈ పాట అమ్రాది జగదీష్ 9లక్షలు పాడగా అసాజి దేవేందర్ తొమ్మిది లక్షల ఒక్క వెయ్యి రూపాయలకు పాట పాడి లడ్డు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని యువజన సంఘం సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు

# భవాని యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ భవానీ మాత దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద భవాని యూత్ ఆధ్వర్యంలో విగ్నేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ ఆది మహావిష్ణు దేవాలయ ఛైర్మన్ వరకాంతం జంగారెడ్డి హాజరైనారు.వారు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన భవాని యూత్ కమిటీ వారిని అభినందించారు. శాంతి సహనం ప్రేమ ఇవన్నీ కూడా భగవంతునిని భక్తితో కొలిచినప్పుడే కోరుకున్నవి సాధ్యమవుతాయని ఆయన అన్నారు. పూజ కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నసంతార్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ,అన్న ప్రసాదాలు స్వీకరించారు.ఈ యొక్క వినాయక నవరాత్రి ఉత్సవాలకు,విగ్రహం, అన్నసంతార్పణ కార్యక్రమానికి సహకరించిన దాతలకు పేరుపేరున భవాని యూత్ అసోసియేషన్ వారు కృతజ్ఞతలు తెలియజేశారు. సాయంత్రం లడ్డు వేలం వేయడం జరిగింది లడ్డు వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నరు. అనంతరం స్వామివారిని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జై బోలో గణేష్ మహారాజ్ కి జై అనే నినాదాలతో స్వామివారిని కొలుచుకుంటూ గ్రామ పరిధిలోని బ్రహ్మదేవుని కుంటలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# ఉత్తమ జర్నలిస్టులకు సన్మానం



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:05నల్గొండ జిల్లా మిర్యాలగూడ వాసవి క్లబ్ ఫౌండర్ కేసి గుప్తా జయంతి పురస్కరించుకొని వాసవి క్లబ్ వారోత్సవాల్లో భాగంగా వాసవి క్లబ్ రీజియన్ 2 కపుల్స్ క్లబ్, డైమండ్ క్లబ్, వనితకు వందనం, వాసవాంబ యూత్ మిర్యాలగూడ, జస్టిస్ అడ్వకేట్ క్లబ్ మిర్యాలగూడలఆధ్వర్యంలో శుక్రవారం ఉత్తమ జర్నలిస్టులకు ఘనంగా సన్మానించారు.ఈ నెల 6 (శనివారం) రోజున జర్నలిస్ట్ డే సందర్భంగా జర్నలిస్ట్ వృత్తిలో ఉత్తమ సేవలందించిన వారి సేవలను గుర్తించి జర్నలిస్టులు రంగా శ్రీనివాస్, ఖాజా హమీదుద్దీన్, ఎండి అస్లాం, బొంగరాల మట్టయ్య లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఐపీసీలు మిట్టపల్లి విజయభాస్కరరావు, విద్యాసాగర్,డిస్టిక్ ఇంచార్జ్ సామా శ్రీనివాస్, డైమండ్ క్లబ్ ప్రెసిడెంట్ పాంపాటి రామలింగయ్య, ట్రెజరర్ కొండూరు పరమేశ్వర్, కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ సోమ వెంకటేశ్వర్లు,వనిత యూత్ వాసమాంబ ప్రెసిడెంట్ సామ హర్షిణి వనిత, వందనం ప్రెసిడెంట్ మందాళపు బాలమణీ, వికేఎస్పి ప్రెసిడెంట్ గట్టు రమేష్, బాహుబలి క్లబ్ ట్రెజరర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# వినాయక లడ్డూను రూ.72,116కు దక్కించుకున్న గొట్టిముక్కల మహేష్ బాబు

ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 5) సూర్యాపేట ప్రతినిధి: జిల్లా కేంద్రంలోని నల్లాల బావి చౌరస్తా వద్ద మార్గదర్శి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల 25వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద గత తొమ్మిది రోజులుగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం నిర్వహించిన స్వామి వారి లడ్డు వేలం పాటలో తెనాలికి చెందిన గొట్టిముక్కల మహేష్ బాబు యూకే నుంచి ఆన్ లైన్ ద్వారా లడ్డూ వేలం పాటలో పాల్గొని రూ.72,116కు స్వామివారి లడ్డూను దక్కించుకున్నారు.ఈ సందర్భంగా మార్గదర్శి యూత్ క్లబ్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు నేరెళ్ల మధు గౌడ్, అధ్యక్షులు సలిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన దాతలకు, మార్గదర్శి యూత్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.గత 25 సంవత్సరాలుగా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విఘ్నాలను తొలగించే గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు.అనంతరం గణేశుని నిమజ్జన శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు కారింగుల వేణు, నేరెళ్ల నరేష్, కొండా రాజేష్, గుణగంటి మధు, పోలగాని ఉపేందర్, గోపగాని గిరి, పొదిల హరి, నేరెళ్ల మిథున్ సాయి, జానయ్య, రామినేని శ్రీను, దోరేపల్లి సైదులు, మద్దెల ఫణి, సలిగంటి నాగయ్య, భూక్య రాజు, చెరుకు రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# తాళ్లూరి మౌనిక ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక ఆధ్వర్యంలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా మౌనిక మాట్లాడుతూ సామాన్య మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని జీఎస్టీ స్లాబ్స్ ను తగ్గించినందుకు హర్షం వ్యక్తం చేశారు. దీనివలన దేశవ్యాప్తంగా అనేకమంది పేద మధ్య తరగతి వర్గాలకు లబ్ధి చేకూరుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో తాళ్లూరు సురేష్ జంపాల రవి మందపల్లి పాపారావు ఏనుగు సుమన్ బాబు మరీదు పరశురాం దొంతిబోయిన సురేష్ దొంతిపోయిన వెంకటరావు బెజవాడ నాగరాజు మామిళ్ళ కోటేశ్వరరావు బోయినపల్లి గోపాల్ బంధం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గతం లో రెవిన్యూ నుండి వచ్చినవారిని రెవిన్యూ శాఖ కు కామారెడ్డి జిల్లా.నుండి బదిలీ అయినా.వారిని హైదరాబాద్ తరలింపు.జిల్లా. కలెక్టర్. కామారెడ్డి



ప్రజాగొంతుక. కామారెడ్డి న్యూస్. ప్రతినిధి. కరుణాకర్ హైదరాబాదులోని హైటెక్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను పొందేందుకు జిల్లాలో గ్రామ పాలనాధికారులుగా ఎంపికైన వారిని శుక్రవారం జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్ కు 7 ప్రత్యేక బస్సుల ద్వారా రెవెన్యూ అధికారులు తీసుకువెళ్లారు. ఆ బస్సులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టర్ కార్యాలయం నుండి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. గతంలో రెవెన్యూ డిపార్ట్మెంట్లో విఆర్వోలుగా మరియు విఆర్ఏ లుగా పనిచేసి ప్రస్తుతం ఇతర డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న వారికి ప్రభుత్వం తిరిగి రెవెన్యూ డిపార్ట్మెంట్ లోకి గ్రామ పాలన అధికారులుగా నియమించడానికి పరీక్ష నిర్వహించింది. ఆ పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని కామారెడ్డి జిల్లాకు 363 మందిని ప్రభుత్వం కేటాయించింది. వారికోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి 335 మందికి హైదరాబాదుకు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో పనిచేస్తూ మళ్లీ మాతృశాఖ అయిన రెవెన్యూ శాఖలో నియామకం పొందుతున్నందుకు అభినందించి రెవెన్యూ శాఖకు ఉత్తమ సేవలందించి మంచి గుర్తింపు పొందాలని సూచించారు. ఈ బస్సులలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి, కలెక్టరేట్ ఏవో సఇద్ మసూద్ తదితరులు వెళ్లారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం6 సెప్టెంబర్ 2025



# జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

శేరిలింగంపల్లి ప్రతినిది సెప్టెంబర్ 04 (ప్రజాగొంతుక) : జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి జ్యోతి ప్రదీపనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య మీనా హరిహరన్ (పూర్వ అధ్యక్షులు, సెంటర్ ఫర్ హెల్త్ సైకాలజీ, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్) హాజరై శేరిలింగంపల్లి మండల పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, గురుకుల కళాశాలల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత , ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న 35 మంది అధ్యాపకులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను (శాలువ, జ్ఞాపిక, పగడి, తాంబూలం) వేదమంత్రాల నడుమ సాంప్రదాయ బద్ధంగా ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం బిల్డర్ సోషల్ వర్కర్ అయిన తూనిక రాఘవేంద్రరావు సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి అధ్యాపక వృత్తి" అని అన్నారు. " అందుకే జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాతి స్థానం గురువుదే అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాములు , బసవలింగం, తాజ్ బాబు, వసుంధర, అధ్యాపకులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి, అమ్మయ్య చౌదరి, వాణి సాంబశివరావు, %+. ఎ%. రావు, శివరామకృష్ణ, బాలాజీ, విష్ణు ప్రసాద్, ఖాదర్ మొయినుద్దీన్, సత్యవాణి, వరలక్ష్మి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెంలో ఘనంగా కొమరయ్య 29వ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 5/కొత్తగూడెం : ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్నసాధించుకున్న హక్కులను రక్షించుకుంటూ, నూతన హక్కులు సాదించుకుంటేనే యూనియన్ కొమురయ్యకు మనమిచ్చే ఘన నివాళి అని, ఆ దిశగా యూనియన్ కార్యకర్తలు కార్మికుల పక్షాననిలబడి పోరాడాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి, యూనియన్ వ్యవస్థాపక సభ్యులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు మనుబోతుల కొమురయ్య 29వ వర్ధంతిని ఏఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సింగరేణి ప్రధాన కార్యాలయం వద్ద కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం రుద్రంపూర్ ఏరియాలో నూతనంగా ఏర్పాటుచేసిన కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం యూనియన్ కొత్తగూడెం బ్రాంచి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ సింగరేణి కార్మికవర్గానికి కొమురయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని, నేడు కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక కొమురయ్య పోరాటం, త్యాగం ఉందని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కోరిమి రాజ్ కుమార్, ఉప ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, కేంద్రకమిటీ నాయకులు జి వీరాస్వామి, వైవి రావు, జి వీరాస్వామి, వంగ వెంకట్, వి. మల్లికార్జున్, ఎస్ వి రమణమూర్తి, ఎస్ సుధాకర్, జె గట్టయ్య, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, కిష్టాఫర్, ఎస్ నాగేశ్వర్రావు, సముద్రాల సుధాకర్, హుమాయూన్, కృష్ణయ్య, సందెబోయిన శ్రీనివాస్, తోట రాజు, కొమురయ్య కుటుంబ సభ్యులు డాక్టర్ శైలజ, సాత్విక్, తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం



ప్రజాగొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 5)భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో మంత్రి నిర్మల సీతారామన్ గారు జిఎస్టి స్లాబ్ తగ్గింపు నేపథ్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి ధన్యవాదాలు తెలుపుతున్న బిజెపి పాపన్నపేట మండలం నాయకులు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి జిల్లా సీనియర్ నాయకులు బి కొండ రాములు మండల ప్రధాన కార్యదర్శి గొల్ల భూషణం లక్ష్మణరావు ఉపాధ్యక్షులు భాగేష్ వెంకటేష్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు వడ్లభాగేష్ మరియు ఎస్టీ మోర్చా అధ్యక్షులు ప్రకాష్ నాయక్ మరియు మండల కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



## లడ్డు ప్రసాదం 4,11,116/-) లకి కైవసం చేసుకున్న

# మర్రిగూడ మాజీ ఎంపీపీ

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):రంగారెడ్డి జిల్లా మన్నెగూడలోని పగోడా ప్లాజా విల్లాస్ లో పగోడా ప్లాజా అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని వేసిన లడ్డు వేలం పాటలో సమస్త కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని పోటాపోటీగా లడ్డువేలం నిర్వహించారు. ఈ లడ్డూ వేలం పాటలో మర్రిగూడ మాజీ ఎంపీపీబిఆర్ఎస్ రాష్ట్ర నాయకులుఅనంత రాజు గౌడ్ గారు పాల్గొనివిఘ్నేశ్వరుని లడ్డు ప్రసాదాన్ని 4 లక్షల 11 వేల 116 రూపాయలకు (? 4,11,116/-) కైవసం చేసుకోవడం జరిగింది.లడ్డూ వేలం పాటలో పాల్గొని లడ్డు ప్రసాదాన్ని కైవసం చేసుకున్న అనంత రాజు గౌడ్ గారిని బ్రాహ్మణులు, కమిటీ సభ్యులు అతనికి శాలువాలతో సన్మానం చేసి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. వీరి కుటుంబానికి అన్ని విధాలుగా ఆ భగవంతుడు తోడుగా ఉండి, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ధనధాన్యాలతో, ఉండాలని వినాయకుని ప్రార్థిస్తూ ఆయనకు లడ్డూను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# దమ్మపేట సొసైటీలో ఒకటే యూరియా కట్ట



ప్రజా గొంతుక సెప్టెంబర్ 5 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధిదమ్మపేట:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లో రైతులు చాలీచాలని యూరియాతో అనేక ఇక్కట్లు పడుతున్న సందర్భాలు మండలంలో అనేకంగానే ఉన్నాయని రైతులు ఇబ్బంది పట్ల చలించిపోయిన సొసైటీ వైస్ ప్రెసిడెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టం ఎర్రప్ప. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల దేశానికి వెన్నుముక్కని,రైతులు కంటతడి పెట్టటానికి అధికార ప్రభుత్వం కారణమవుటం సమన్యాసం కాదని మండిపాటుకు గురయ్యారు,అదేవిధంగా దమ్మపేట మండల కేంద్ర పరిసర ప్రాంతాల్లో యూరియా పట్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,సొసైటీకి కొద్ది మొత్తంలో యూరియాని సరఫరా చేసి రైతులకు సరిచూచమనటం హేయమైన చర్యని,దమ్మపేట ఏజెన్సీ ప్రాంతాల్లో ఎక్కువగా రైతులు ఉన్న నేతృత్వంలో ప్రభుత్వం తక్కువ మొత్తంలో యూరియా బస్తాలు దమ్మపేట కేంద్రానికి దిగుమతి చేయటం సరైన నిర్ణయం కాదని,ప్రభుత్వం రైతులకు ఎప్పుడు ఒకటే యూరియా కట్ట ఇచ్చి సరిచేయాలని సంబంధిత యాజమాన్యానికి సరిదిద్దాల అనటం ఖండిస్తున్నానని సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప తెలిపారు,సంబంధిత శాఖలో అధికారులు సైతం రైతులు ఆగ్రహానికి అధికార యంత్రాంగం పదోన్నతులు నమ్మకాలు కోల్పోతున్నాయని, తప్పుడు ప్రవచనాలు వినపడుతున్న తరుణాల్లో నిందలు పడే అవకాశాలు ఉన్నాయని కొనియాడారు,అదేవిధంగా అధికార ప్రజా ప్రతినిధులు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ.చొరవ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం నుంచి తన సొంత మండలానికి అయినా ఆ సమతుల్యతంగా యూరియాని దిగుబడి చేసి రైతులకు సమస్యల పట్ల విముక్తి కలిగించాలని కోరారు.



# పలు వినాయక మండపాలను దర్శించుకున్న మాణిక్ యాదవ్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు సెప్టెంబర్ 5.అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పటేల్ గూడా కాలనీకి చెందిన హరివిల్లు కాలనీ, సూర్యోదయ కాలనీ, కిష్టారెడ్డిపేట్, శ్రీరామ్నగర్, ఇసుక బావి తదితర ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వినాయకుని అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి పూజలు చేసి, ప్రసాదం స్వీకరించిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్,ఈ సందర్భంలో మాణిక్ యాదవ్ మాట్లాడుతూ వినాయక చవితి శుభసందర్భంగా ప్రతి ఇంటా గణనాధుని ఆశీస్సులు లభించాలని, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నాను. బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజలతో కలిసి ఉంటూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే పార్టీ. ఇలాంటి పుణ్యకార్యాల్లో పాల్గొనడం నాకు గౌరవంగా భావిస్తున్నాను" అని అన్నారు.

## సెప్టెంబర్ 07న కొండగట్టు

# ఆలయం మూసివేత



ప్రజా గొంతుక /మల్యాల సెప్టెంబర్మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం గ్రహణం సందర్భంగా తేదీ0 7-09- 2025 ఆదివారం రోజున రాత్రి రాహు గ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయం నందు తేదీ 07 -09 -2025 ఆదివారం రోజున మధ్యాహ్నం 12:30 నిమిషాలకు స్వామివారికి నివేదన అనంతరం దేవాలయ ద్వారా బంధనం చేయబడును మరియు తేదీ 07 -09 -2025 ఆదివారం రోజున 12 గంటలకు నుండి అన్ని అర్జిత సేవలు రద్దు ఖర్చు అయినది తిరిగి గ్రహణం అనంతరం అనగా తేదీ0 8-0 9 -2025 సోమవారం రోజున పుణ్యవచనం సంప్రోక్షణ తిరుమంజనం అండ్ ఆరాధన అనంతరం ఉదయము 7 గంటల నుండి యధావిధిగా భక్తులకు సర్వదర్శనం మరియు హర్షిత సేవలు ప్రారంభమగును అని ఆలయ ఈవో తెలియజేశారు



## ప్రధాని నరేంద్ర మోడీ

# చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట సెప్టెంబర్ 5 :హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో జీఎస్టీ స్లాబ్ తగ్గింపు ద్వారా దేశ వ్యాప్తంగా ప్రజలకు ఊరట కలిగిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా రామకృష్ణ మరియు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ తీసుకుంటున్న ఆర్థిక నిర్ణయాలు ఎల్లప్పుడూ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకున్నవే.జీఎస్టీ స్లాబ్ తగ్గింపు వలన వ్యాపార వర్గాలకు ఊరట కలగడం తోపాటు, వినియోగదారులకు కూడా లాభం చేకూరనుంది సాధారణ ప్రజల భారం తగ్గించేందుకు తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు కోడెపాక స్వరూప, యువ మోర్చా జిల్లా నాయకులు కొత్తపల్లి శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, మండల ఉపాధ్యక్షుడు కోమటి రాజశేఖర్, కార్యదర్శి మేకల సుమన్, బూతు అధ్యక్షులు భాసని నవీన్, కన్నబోయిన రమేష్, కూరాకుల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# మనిషి జీవనశైలిని నిర్దేశించిన ఆదర్శప్రాయుడు మహమ్మద్ ప్రవక్త

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర :మానవాళికి మార్గదర్శి మహమ్మద్ ప్రవక్త అని తెలంగాణ ముస్లిం ఐక్య సంఘ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ తెలిపారు.మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని స్థానిక మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం సెప్టెంబర్ 20న ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే ముస్లిం ధార్మిక సభ గోడ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,నేటి ప్రపంచం ఎలాంటి విలువలను కోరుకుంటున్నదో ఆ విలువలను మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి అందించారని తెలిపారు.మనిషి పుట్టుక నుంచి మరణం వరకు జీవించవలసిన శైలిని నిర్దేశించిన ఆదర్శప్రాయుడు మహమ్మద్ ప్రవక్త అన్నారు.సమానత్వం సామాజిక న్యాయం,ప్రాంతీయ విభేదాలు పురుష ఆధిపత్యం మత ఆధిపత్యాన్ని ప్రవక్త తీవ్రంగా నిరసించారని తెలిపారు.ఆయన చూపిన మార్గంలో జీవిస్తే శాంతి సామరస్యం,సోదరభావం విరాజిల్లుతాయన్నారు.ఈనెల 20న ఖమ్మంలో జరిగే ముస్లింల ధార్మిక సమ్మేళనంకు ఢిల్లీ, ఉత్తరప్రదేశ్,పంజాబ్ నుంచి తెలుగు రాష్ట్రాల నుంచి ధార్మిక గురువులు హాజరై ఇస్లాం సందేశాలు మహమ్మద్ ప్రవక్త బోధనలు బోధించనున్నట్లు తెలిపారు.ఈ సభకు ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి ముస్లింలు వేలాదిగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.మధిర నియోజకవర్గంలోని ముస్లిం ధార్మిక సభ గోడ పోస్టర్లను ఎర్రుపాలెం బోనకల్లు ముదిగొండ మండలాల్లో సంఘం నేతలు ఆవిష్కరణ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం నేతలు షేక్ హుస్సేన్ సాహెబ్,షేక్ మొహమ్మద్ గౌసుద్దీన్ షేక్ గాలిబ్ సయ్యద్ రషీద్ షేక్ బాషిత్ అలీ మెహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు



జగిత్యాల నియోజకవర్గం ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ పట్టణం , మండల పరిధిలోని గ్రామాలలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు జరుపుకున్నారు గణేష్ నవరాత్రుల్లో భాగంగా తొమ్మిది రాత్రులు పూజలు అందుకున్న గణనాధున్ని పదవరోజున నిమజ్జన కార్యక్రమంలో భాగంగారామాజీపేట గ్రామంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ (ఇప్పకాడ) ఆధ్వర్యంలోని గణనాథున్ని రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలోని గణనాథున్ని పెద్ద సంఖ్యలో పిల్లలు పెద్దలు భక్తి పాటలతో మహిళలు కోలాటాలు వేస్తూ గణపతి బొప్పా మోరియా అంటూ నినాదాలతో చెరువులో భక్తి భావంతో మమ్మల్ని అందరినీ సల్లంగా చూడాలి అని కోరుకుంటూ గణేష్ నిమజ్జనం చేశారు. ఇందులో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు మరియు రెడ్డిస్ యూత్ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర నియోజకవర్గ కేంద్రమైన మధిర మండలం లో ఇటీవల అధిక వర్షాలు వరదల కారణంగా రైతులకు జరిగిన పంట నష్టాన్ని పరిశీలించేందుకు వంగవీడు,కృష్ణాపురం గ్రామాల పరిదిలో టి.డి.పి నాయకుల బృందం పర్యటించింది.ఈ సందర్భంగా వంగవీడు రెవెన్యూ లో కౌలు రైతు బాణావత్.బంగీ(పట్టాదారు చావా.విజయ) తనకు చెందిన 10 ఎకరాల పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నదని నాయకులకు వివరించాడు.టి.డి.పి ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ డా,వాసిరెడ్డి.రామనాధం రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు





మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట నష్ట పరిహారాన్ని చెల్లించి ఆదుకోవాలని పంట నష్టాన్ని పారదర్శకంగా అంచనా వేసేలా సంబందిత అధికారులు ఉద్యోగులను ఆదేశించాలని అలాగే యూరియా కొరతను తీర్చాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు మార్నీడి.పుల్లారావు పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు,రైతు నాయకులు వాసిరెడ్డి ప్రకాశరావు ఉపేంద్ర మాట్లాడుతూ 1 ఎకరం వున్న రైతుకు,5 ఎకరాలు వున్న రైతుకు 1 యూరియా బస్తా ఇస్తున్నారని దీని వల్ల ఉపయోగం ఏమిటని ప్రశ్నించారు,రెండవ పంటకైనా యూరియా కొరత లేకుండా చూడాలన్నారు.టి.డి.పి నాయకుల బృందంలో తెలుగుయువత నాయకుడు యలమంచలి శివ పట్టణ ఉపాధ్యక్షుడు మేడా వెంకటేశ్వరావు ఐ.టి.డిపి నాయకుడు అనుమోలు సతీష్ వున్నారు కృష్ణాపురం గ్రామానికి చెందిన మండల నాయకుడు దేవభక్తుని వెంకట్ కర్నాటి జయప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతు నాయకులు కర్నాటి వీరభద్రరావు నల్లమలరాము తాతిన రాంబాబు కర్నాటి.శ్రీనివాసరావు చెరుకూరి.వెంకట్రావు సూరోజు రాజు తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న వాస అంజయ్య

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామ హై స్కూల్ తెలుగు ఉపాధ్యాయులు వాస.అంజయ్య ను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు మరియు డిఈఓ సత్యనారాయణ సన్మానించారు.




# కనుల పండుగగా గణేష్ చౌక్ గణేష్ నిమజ్జనం..

ప్రజాగొంతుక//హత్నూర సెప్టెంబర్05//

హత్నూర మండలం కాసాల గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ చౌక్ గణేష్ నిమజ్జనం శుక్రవారం కనుల పండుగ గా జరిగింది. నిర్వవాహకులు నిమజ్జనం సందర్భంగా గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.విఘ్నేశ్వరునికి పూలతో ప్రత్యేక అలంకరణ చేసి, ఘన నాథున్నీ పురవీధుల గుండా ఊరేగింపు చేశారు.నిమజ్జనం సందర్భంగా సంఘం సభ్యులు కోలాటం అడగ,యువకులు డీజే



పెట్టుకుని డాన్సులు చేస్తూ గణేశుని కాసాల గ్రామంలో నీ పెద్ద చెరువు లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ బొజ్జ గణపయ్య ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సం

# దెందుకూరు లో శ్రీ బాలగణేష్ ను దర్శించుకున్న మధిర తాహసిల్దార్ రాంబాబు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామం లో 40వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శ్రీ బాలగణేష్ అసోసియేషన్ గణనాథుడిని మధిర తాహసిల్దార్ రాంబాబు కుటుంబ సమేతంగా వచ్చి దర్శించుకున్నారు. ముందుగా వారికి గణనాథుడి వద్ద అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనం తో పాటుగా స్వామి వారి తీర్ద ప్రసాదాలను అందించారు. అనంతరం అసోసియేషన్ బాధ్యులు



అయితం వెంకటేశ్వరరావు శాలువాలతో తాహసిల్దార్ రాంబాబు దంపతులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో శ్రీ బాలగణేష్ అసోసియేషన్ సభ్యులు సహా పలువురు పాల్గొన్నారు.

# హాలియామస్జిద్-ఎ-మునవ్వరాలో రక్తదాన కార్యక్రమం విజయవంతం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:05

మిలాదున్ నబీ సందర్భంగా,,మస్జిద్-ఎ-మునవ్వరాహాలియా లోనమాజ్-ఎ-జుమ్మా అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించబడినది.ఈ రక్తదాన శిబిరానికి అధిక సంఖ్యలో యువకులు విచ్చేసి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి వ్యక్తిగతంగా ప్రత్యేక ధన్యవాదములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అబ్రార్, అన్వర్, రషీద్,ఇస్మాయిల్,ఇక్బాల్, ముత్వార్, ఎం. డి.రషీద్, డాక్టర్ బహదూర్ షా, మెషీన్ ,అలీం, షేక్ ఖాజా,అబ్దుల్లాహ్,అహద్ ,షఫీ , సమీర్ , జానీ, అహద్ ,షఫీ , సిరాజ్, సమీర్ , జానీ, ఆమన్ తదితరులు పాల్గొన్నారు





# సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 05 (ప్రజాగొంతుక) :

సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోనీ నానక్ రామ్ గుడాలో రూ 42.00 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం కాలనీ వాసులు, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని, అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. అదేవిధంగా కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా వారి సహాయ సహకారాలు ఉంటాయని కాలనీ వాసులకు తెలపటం జరిగింది. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్, సీనియర్ నాయకులు బబ్లూ సింగ్, గోపాల్, నానక్ రామ్ గుడా వాసులు, స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వినాయకుడికి రవికుమార్ యాదవ్ ప్రత్యేక పూజలు

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 05 (ప్రజాగొంతుక) : వినాయక చవితి నవరాత్రి



వేడుకల్లో భాగంగా శుక్రవారం శేరిలింగంపల్లిలోని పలు డివిజన్ లు మియాపూర్ డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్, హఫీజ్ పేట్ గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద, శివాలయం వద్ద, హుడా కాలనీ సాయిబాబా ఆలయం వద్ద, చందా నగర్ వేమన కాలనీ వీకర్ సెక్షన్ , కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ ఏ బ్లాక్, లింగంపల్లి డివిజన్ పరిధిలోని సుదర్శన్ నగర్, మసీద్ బండ గ్రామంలోని క్యామ్లాట్ లేఅవుట్, వడ్డెర బస్తీ గణేష్ మండపాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# ఆచార్య దేవో భవ

## అమ్మ నాన్న తరువాత పూజించే అర్హత గురువుకి మాత్రమే ఉంటుంది

అడ్వకేట్ కే. చంద్ర శేఖర్ నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:05అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని అమీర్అలి ఫౌండేషన్ లో పలురకాల సేవ కార్యక్రమాలు లో పాల్గొన్న ఉపాధ్యాయులు షరిఫ్ ఏడుకొండలు నసీరుద్దీన్ కి ఆత్మీయ సన్మానం చేసి గౌరవించుకున్నా అమీర్అలి ఫౌండేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడ్వకేట్ కే.చంద్ర శేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదిసమాజానికి ఎందరో మేధావులని శాస్త్రవేత్తలని ఉన్నతమైన ఉద్యోగులని అందించే ఏకైక వృత్తి ఉపాధ్యాయులది అమ్మ నాన్న తరువాత మనం గౌరవించుకుంటూ ఈరోజు అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి ఆత్మీయ సన్మానం చేయడం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న గడ్డం రమణయ్య మాట్లాడుతూ శిష్యుల శ్రేయస్సు కోరి ఏ స్వార్థం లేకుండా నిస్వార్థంగా విద్యార్థుల భవిష్యత్తు బంగారుబాటలో నడిచేలా ప్రతి గురువు కి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు అన్నారు అమీర్అలి మాట్లాడుతూ ఈరోజు నావంతు భాధ్యతగా సమాజసేవ చేయ్యాలనే ఆలోచన రావడానికి కారణం మా గురువులు నేర్పిన క్రమశిక్షణ విలువలు కూడ ఒక భాగమే ఎందరో మహానుభావులు అందరికి వందనాలు అని అన్నారు ఈ కార్యక్రమం లో అన్వరొద్దిన్ గౌస్ బాబ బలరాం యూసుఫ్ మైనుద్దిన్ పాల్గొన్నారు



# గచ్చిబౌలి డివిజన్ పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే ప్రారభించాలి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 05 (ప్రజాగొంతుక) : గచ్చిబౌలి డివిజన్ పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శిరీష ను కోరారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేటర్ ఏఈ.తో సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలు, కొనసాగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని కార్పొరేటర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను కోరారు. గచ్చిబౌలి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యమని కార్పొరేటర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఈ.రషీద్, రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్మీ ఉద్యోగికి ఘనంగా గురుపూజోత్సవం..

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవేలికిచర్ల గ్రామంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి మంత్రి వెంకటేష్ గత మూడు నెలలుగా ఆర్మీ సెలక్షన్ కోసం గ్రామ యువతకు ఉచిత ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది కనుక మంత్రి వెంకటేశంకు శిక్షణ విద్యార్థులు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి వరకు ఎదిగారు.అలాగే ఉపాధ్యాయ (గురువు )వృత్తి చాలా పవిత్రమైనది సమాజంలోని డాక్టర్లని లాయర్లని ఆర్మీ ఉద్యోగులు,అధికారులని అందరినీ తయారు చేసేది గురువులు మాత్రమే అని అన్నారు.ముఖ్యంగా ఒక దేశం అభివృద్ధి చెందాలంటే ఆదేశంలో గురువు పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్మీ మల్లేష్,శిక్షణ విద్యార్థులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం6 సెప్టెంబర్ 2025



## నేతాజీ నగర్ లో లడ్డూలను కైవసం చేసుకున్న గుంటి యాదగిరి సాగర్, దయాకర్ సాగర్

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 05 (ప్రజాగొంతుక) : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీలో గల్లీ కా గణేష్ ఉత్సవ కమిటీ, ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గురువారం నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలంలో పాటలో రూ. 2 ,10,000 వేలకు గుంటి యాదగిరి సాగర్ దక్కించుకోగా, రెండవ లడ్డూ దయాసాగర్ 1 ,08,000 వేలకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు లడ్డూను వారికి అందచేసి అభినందనలు తేలిపారు. అనంతరం వినాయక అనుగ్రహం వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని ఆ లంబోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, భక్తులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేసినందుకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తేలిపారు.



## పాతూరు గణేశుని నిమజ్జనం గణపతికి పూజ చేసి శోభా నిర్వహించిన పి, దుర్గ ప్రసాద్ అర్చకులు నవీన్ శర్మ

ప్రజాగొంతుక (పాపన్నపేట, సెప్టెంబర్ 5)

పాపన్నపేట లోని పాతూరు హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ ని శోభాయాత్ర కార్యక్రమం గురువారం నిర్వహించారు గణేశుని నిమజ్జన కార్యక్రమానికి సంస్కృతిక కార్యక్రమాలతో వివిధ ప్రాంతల నుండి వచ్చిన వారు వివిధ ఆట పాటలతో కన్నుల పండుగ శోభాయాత్ర కార్యక్రమనీ పోతేదర్ దుర్గాప్రసాద్ నవీన్ శర్మ ఆధ్వర్యంలో శోభయాత్ర కొనసాగింది ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాల నుండి ప్రజలు పాతుర్ కాలనీ వాసులు సహారా యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనీ గణేశుని శోభాయాత్ర నిర్వహించారు.



## త్రిశక్తి వనిత గ్రూప్ ఆధ్వర్యంలో

### ఉపాధ్యాయులు, పాత్రికేయులకు ఘనంగా సన్మానం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట: త్రిశక్తి వనిత గ్రూప్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు, పాత్రికేయులకు జిల్లా కేంద్రంలోని శ్రీ భగవద్గీత మందిరంలో శుక్రవారం త్రిశక్తి వనిత గ్రూప్ వ్యవస్థాపకులు పసుపర్తి జ్యోతి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థిగా ఉంటూ ఎంతో జ్ఞానాన్ని లక్ష్యసాధన వైపు విద్యార్థులు ఉండేలా నిబద్ధత, అంకితభావంతో కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఉన్నత ఉన్నత శిఖరాలను అధిరోహించేలా నిరంతరం పాటు పడుతున్నారని అన్నారు. అదేవిధంగా జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా ఉంటూ సమాజాన్ని చైతన్యవంతులుగా ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు చేసే సేవా కార్యక్రమాలను ప్రజలకు నిరంతరం అందిస్తూ పౌర సమాజాన్ని మేలుకొలుపుతున్నారని చెప్పారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు, ఉపాధ్యాయులను పాత్రికేయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పసుపర్తి కృష్ణమూర్తి, మొరి శెట్టి రామ్మూర్తి, రాచకొండ శేఖర్, నవిలిపురి నరేందర్, గుండా చంద్రశేఖర్, కర్నాటి సురేందర్, తల్లాడ భాస్కర్, జర్నలిస్టులు కొండా శ్రీనివాసరావు, ఉయ్యాల నరసయ్య, దారం రమేష్, తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది . ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):

మర్రిగూడ మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కు ఎంపికై ఈరోజు నల్గొండ పట్టణంలోని చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో గౌరవ రోడ్లు భవనాల శాఖ మంత్రి వర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి చేతుల మీదుగ డి. మంజుల స్కూల్ అసిస్టెంట్ ఎంపీ యుపిఎస్ వట్టిపల్లి, బాడిగఅంజయ్య, టి.రత్నకుమారి,ఎస్ జి టి ఎంపీ యుపిఎస్ రా%శీ%రెడ్డి పల్లి, పోతుగంటి స్వప్న ఎంపీపీఎస్ ఇందుర్తి, కె .స్వరాజ్యం, పిఎస్ హెచ్ఎం ఎంపీపీఎస్ శివన్నగూడ,వై. మంజులత ఎంపీపీఎస్ దామర భీమనపల్లి, సబిత, పిజిటి టిజి ఎంఎస్ మర్రిగూడ గార్లకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన సందర్భంగా శాసనమండలి సభ్యులు నెల్లికంటిసత్యం గారు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీతల ను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవార్డు మీ పట్ల మరింత బాధ్యతను పెంచిందని విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలోకి పయనింపచేయాలని పాఠశాలలో నాణ్యత విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి, ఎస్సీ ఎస్టీ సంఘం రాష్ట్ర నాయకులు ఉడావత్ లచ్చి రామ్ నాయక్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా సాంస్కృతిక కార్యదర్శి గిరి యాదయ్య, మండల అధ్యక్షులు ఎన్ .శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఎస్.వెంకట్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం లో బాగంగా అవార్డు ప్రశంస పత్రం అందుకున్న అంజలి

### మహిళా సభ్యులతో మరియు సిబ్బందితో పని చేయించడంలో ప్రత్యేక గుర్తింపు

ప్రజా గొంతుక /మల్యాల సెప్టెంబర్

హైదరాబాదులో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గా నిర్వర్తించిన వారికి గాను రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు మరియు ప్రశాంశ పత్రం అందుకున్నమల్యాల మండలంలోని ముత్యంపేట కొండగట్టు గ్రామానికకి చెందిన అంజలి ఉషోదయ మండల సమాఖ్య అధ్యక్షులుగా చేసిన కాలంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గా పని చేస్తూ విశేష కృషి చేసినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి. శుక్రవారం రోజు జరిగిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో అవార్డు మరియు ప్రశంస పత్రం అంజలికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేయడం జరిగింది. అభినందించిన అధికారులు గతంలో అంజలి మండల సమైక్య అధ్యక్షులుగా చేసిన కాలంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సభ్యులు అధికారుల సమన్వయంతో వివిధ సేవలు అందించినందుకు గాను ఈరోజు రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి చేతులమీదుగా అవార్డు మరియు ప్రశంస పత్రం తీసుకున్నందుకుగాను జిల్లా అధికారులు డిఆర్డిఓ రఘువరన్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అలాగే అడిషనల్ డిఆర్డిఓ, వివిధ వింగ్ ల డిపియం లు, విద్యాశాఖ డీఈఓ, అభినందించడం జరిగింది. ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపిన ఉషోదయ మండల సమాఖ్య ఏపియం దేవరాజ్, గతంలో పనిచేసిన ఎపియం చిన్న రాజయ్య మరియు సమాఖ్య ప్రతినిధులు, సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.




## తరగతి గదిలోని దేశ భవిష్యత్..

### ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి....

### శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా వేడుకలు

ప్రజాగొంతుకపాపన్నపేట సెప్టెంబర్5)

తరగతి గదిలో దేశ భవితను తీర్చిదిద్దే మార్గదర్శకులు, సమాజానికి జ్ఞానాన్ని పంచుతున్న గురువులని శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ అన్నారు. శుక్రవారం నాడు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులుతో కలిసి ఘనంగా నివాళులర్పించారు దేశ భవిష్యత్ గురువు చేతిలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నిటలాక్షప్ప... సుమన్ తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## మహమ్మదాబాద్‌లో

### ప్రధానమంత్రిచిత్రపటానికి పాలాభిషేకం:

మహమ్మదాబాద్ సెప్టెంబర్ 5 ప్రజా గొంతుక న్యూస్

మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంభారతీయ జనతా పార్టీ మహమ్మదాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు మూస నరసింహ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కొత్త జి ఎస్ టి సంస్కరణలకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మూస నరసింహ మాట్లాడుతూ, ఎర్రకోటపై ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ప్రధానమంత్రి మోదీ జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు మేలు చేశారని తెలిపారు. పాలు, మందులు, విద్యా వస్తువులపై 0% జీఎస్టీ, ట్రాక్టర్లు, ఇరిగేషన్ పరికరాలపై 5% జీఎస్టీ, బైక్‌లు, కార్లు, ఆటోలపై 28% నుంచి 18%కి తగ్గింపు,ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లకు సులభ రిజిస్ట్రేషన్, వేగవంతమైన రిఫండ్‌లు వంటి చర్యలు రైతుల నుంచి వినియోగదారుల వరకు అందరికీ లాభించనున్నాయని అన్నారు.జిల్లా కౌన్సిల్ సభ్యుడు కురువ కృష్ణ మాట్లాడుతూ, ఈ సంస్కరణలు వికసిత భారత్ లక్ష్యం వైపు బలమైన అడుగు అని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో. ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, కిషన్ మోర్చా నాయకులు నరసింహులు, చౌదరి శ్రీనివాసులు, మాజీ బీజేవైఎం అధ్యక్షుడు గూళ్ల శ్రీనివాస్, కార్యదర్శి ఈశ్వర్, బూత్ అధ్యక్షులు శ్రీనివాసులు, చెన్నయ్య, ఆంజనేయులు, గిరిజన మోర్చా నాయకులు సురేష్ కుమార్, బెణిక్య నాయక్, కార్యకర్తలు శివకుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గురువును సత్కరించిన విద్యార్థి

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 5/



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ధన్బాద్ గ్రామపంచాయతీ లోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, పాఠశాల పూర్వ విద్యార్థి ఎన్.డి. కీర్తి, తన గురువును సత్కరించి అందరికీ ఆదర్శంగా నిలిచారు.ప్రస్తుతం ఇల్లందులో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ టెక్నికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న కీర్తి, తన విజయం వెనుక తన గురువు బోధన ఉందని చెప్పారు. “గురువు ఆశీర్వాదమే నా ప్రగతికి కారణం. ఈరోజు నన్ను నిలబెట్టింది ఆయన బోధన” అని కీర్తి అన్నారు. తన గురువు పట్ల కృతజ్ఞతగా, ఆయనను పూలమాల, శాలువాతో సత్కరించారు.కీర్తి చేసిన ఈ పనిని చూసి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు ఎంతో సంతోషించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ఇలాంటి సంఘటనలు ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని బ్రదర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం గురువుకు హృదయపూర్వక నమస్కారంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుక

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల లో డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణణ్ జయంతిని పురస్కరించుకుని ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ అధ్యాపకులు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి.జైదాస్ మాట్లాడుతూ గురువుల ప్రాముఖ్యతను సమాజ నిర్మాణంలో వారి పాత్రను వివరించారు. డాక్టర్ రాధాకృష్ణన్ జీవిత విలువలను ఆదర్శాలను గుర్తుచేస్తూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో జ్ఞానం మాత్రమే కాకుండా నైతిక విలువలు క్రమశిక్షణను కూడా పెంపొందించాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు.కళాశాలలోని అధ్యాపకులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తపరిచి గురువు-శిష్య సంబంధం విద్యారంగంలో ఉపాధ్యాయుల బాధ్యతలను గుర్తు చేశారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ బి తౌరియా మరియు ఈ కార్యక్రమంలో ఆర్ లత యూ కృష్ణ జి.కృష్ణ సి ఎహె సాంబయ్య పి కమల వి.భాగ్యలక్ష్మి వి శుభారాణి టీ ప్రగతి ఎస్ కె జరీనా బేగం సుధారాణి కె గురవయ్య దేవదాసు టీ నాగరాజు ఎం లాలయ్య కె కొండలరావు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం

దేశ ప్రజలకు మోదీ అందిస్తున్న దసరా కానుక ఈ పన్ను సంస్కరణలు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తీసుకోచ్చిన జిఎస్టి లోని పన్ను సంస్కరణ సందర్భంగా కుల్కచర్ల మండల బీజేపీ అధ్యక్షులు గుడాల వెంకటెష్ ఆధ్వర్యంలో మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కరణం ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశంలో టాక్స్ లు తగ్గిన సందర్భం ఏదైనా ఉందంటే అది మోడీ ప్రభుత్వంలో మాత్రమే అన్నారు.ఇప్పటిదాక రైల్వే టికెట్ రేటు పెంచలేదు.ఉద్యోగుల జీతాలు పెరిగాయి,రైల్వే స్టేషన్లు ఆధునీకరించబడుతున్నాయని అన్నారు.ఇవన్నీ పారదర్శక పాలనలో సాధ్యం.జిఎస్టి అమలులోకి వచ్చి పన్నులు సక్రమంగా వసూలు అవుతున్నాయి.కాబట్టి ఆ మేరకు ప్రజలకే పన్ను భారాన్ని తగ్గిస్తున్న ఆదర్శ ప్రభుత్వం మోదీ ప్రభుత్వం అని కొనియాడారు.ఇది మధ్య,పేద తరగతి ప్రజలకు వరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ కాటన్ పల్లి అంజిల్లయ్య,దిశా కమిటీ మెంబర్ జానకి రాం,చంద్రలింగం,బిచ్చయ్య, ఎంపీటీసిల మండల కో-కన్వీనర్ గాదె మల్లేష్,మండల ప్రధాన కార్యదర్శులు హన్మంతు,పోమాల నరేష్,కార్యదర్శి మల్లేష్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్, గిరిజన మోర్చా అధ్యక్షులు మహేష్,ప్రవీణ్,ప్రభు,శేఖర్,రాజు, వెంకటేష్,మల్లేష్,ధను,తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పేద మధ్యతరగతి ప్రజలు వాడే వస్తువులపై జిఎస్టి భారాన్ని తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న నరేంద్ర మోదీ చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ బచ్చన్నపేట మండల శాఖ బిజెపి అధ్యక్షుడు బంగారు మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద విద్యార్థులు వాడే పెన్సిల్లు, పెన్నులు, పుస్తకాలు అదేవిధంగా, పీఎం ఆవాస్ యోజన పథకం ద్వారా పేదలు నిర్మించుకుంటున్న ఇండ్లకు వాడుతున్న సిమెంటు, స్టీలు అదేవిధంగా మధ్యతరగతి ప్రజలు వాడే నిత్యవసరాల పైన జీఎస్టి భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పార్లమెంటు లో ఏకగ్రీవంగా తీర్మానిస్తూ చేసేందుకు కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీ కి ప్రజలు రుణపడి ఉంటారని, నరేంద్ర మోడీ కి పేద మధ్యతరగతి ప్రజల కష్టాలు తెలుసు అని వారు అనుభవించి వచ్చారు కావున కష్టాలు తీర్చేందుకు ఎల్లప్పుడూ మోదీ ముందు ఉంటారని అన్నారు నరేంద్ర మోడీ కి పాలాభిషేకం మాత్రమే కాదు అని పేద ప్రజల గుండెల్లో వారి గుడి కట్టారు అని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మిన్నెలాపురం జలంధర్, సీనియర్ నాయకులు కూరల వెంకటరెడ్డి, దొంతల చంద్రమౌళి, చిమ్ముల నరేందర్ రెడ్డి, పెండెం నాగేష్, ఉపాధ్యక్షుడు రాపల్లి చక్రపాణి, బీజేవైఎం ఉపాధ్యక్షుడు కక్కర్ల గణేష్,కేశయ్య, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కరోజు రేషన్ డీలర్ల బంద్

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గత 40 సంవత్సరాల నుండి రేషన్ డీలర్లు గా పనిచేస్తున్నామని గవర్నమెంట్ నిబంధనల ప్రకారం ప్రజా పంపిణీ చేస్తున్నామని కానీ మాకు కనీస లేబర్ యాక్ట్ ప్రకారం కూడా చేసిన పనికి గవర్నమెంట్ వేతనం ఇస్తలేరని రెండు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో డీలర్లకు 5000 రూపాయల గౌరవ వేతనం, మరియు క్వింటాలకు 300 రూపాయల కమిషన్ ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టి అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాట ఇచ్చి ప్రభుత్వం వచ్చి 21 నెలలు గడుస్తున్నా ఇంతవరకు అమలు చేయలేదని సంబంధిత మంత్రులను కలిసి వినతి పత్రాలు ఇచ్చిన కూడా ఇంతవరకు మా గురించి ఆలోచన చేసే పరిస్థితి లేదని ప్రభుత్వం , ఐదు నెలల సెంట్రల్ కమిషన్ ఇప్పటివరకు ఇవ్వలేదని తెలంగాణ రేషన్ డీలర్ అసోసియేషన్ ఒక్కరోజు బందుకు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో కట్టుబడి ఈరోజు నెక్కొండ రేషన్ డీలర్లు మండల అధ్యక్షులు గోరంట్ల వెంకటనారాయణ ఆధ్వర్యంలో బంద్ పాటించారు



## అడవి వెంకటాపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

ప్రజా గొంతుక,చౌడాపూర్:చౌడాపూర్ మండలం అడవి వెంకటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రాంమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆశోక్ కుమార్,మండల నాయకుల ఆధ్వర్యంలో అడవి వెంకటాపూర్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఇందులో గ్రామ కమిటీ అధ్యక్షులు వాడిత్య రవీందర్,ఉపాధ్యక్షులు నేనావత్ మోహన్,ప్రధాన కార్యదర్శి చుక్కయ్య,

కార్యదర్శి లుసబవత్ హనుమంతు, పాత్లావత్ గోపాల్,యూవజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఫత్లవత్ శ్రీను,ఉపాధ్యక్షులునేనావత్ లింగ్య నాయక్,ప్రధాన కార్యదర్శి గాకాత్రవత్ రమేష్,మహిళా అధ్యక్షురాలిగానేనావత్ వాలీబాయి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రములో ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు శివరాం నాయక్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,మండల ఉప అధ్యక్షులు నర్సింహా నాయక్,సలీమ్,వెంకటయ్య గౌడ్,మాజీ సర్పంచ్ శేఖర్,రాజేందర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాము,రవి నాయక్,అడవి వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రం కళ్యాణ్ నగర్ కాలనిలో బిఎన్ ట్యూషన్ కారస్పాండెంట్ హరిత పురుషోత్తం ఆధ్వర్యంలో చిన్నారులు ఘనంగా వినాయక ఉత్సవాలు నిర్వహించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చిన్నారులు గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. గణపతి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ పూజలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ముఖ్యంగా స్వామి వారి లడ్డును బిఎన్ ట్యూషన్ 10వ,తరగతి విద్యార్థి 11,101 రూ"లకు సొంతం చేసుకొని స్వామి వారి కృపకు పాత్రులైనారు.విద్యార్థులు కోలాటం,డ్యాన్స్ లతో అందరిని అలరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు దంపతులు,శ్రీకాంత్,భరత్,స్వాతి దంపతులు,చిన్నారి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా గణేష్ చౌక్ గణేష్ నిమజ్జనం..



ప్రజాగొంతుక//హత్నూర సెప్టెంబర్05//హత్నూర మండలం కాసాల గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ చౌక్ గణేష్ నిమజ్జనం శుక్రవారం కనుల పండుగ గా జరిగింది. నిర్వవాహకులు నిమజ్జనం సందర్భంగా గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.విఘ్నేశ్వరునికి పూలతో ప్రత్యేక అలంకరణ చేసి, ఘన నాథున్నీ పురవీధుల గుండా ఊరేగింపు చేశారు.నిమజ్జనం సందర్భంగా సంఘం సభ్యులు కోలాటం అడగ,యువకులు డీజే పెట్టుకుని డాన్సులు చేస్తూ గణేశుని కాసాల గ్రామంలో నీ పెద్ద చెరువు లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ బొజ్జ గణపయ్య ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరారుు

## మహాసభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన...



జోగులాంబ గద్వాల జిల్లా సెప్టెంబర్5( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని మానవపాడు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర 10వ మహాసభ పోస్టర్లను ఆవిష్కరించిన రాష్ట్ర దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ ఆయన మాట్లాడుతూ..ఈనెల 19వ తారీఖున హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర 10వ మహాసభలను ప్రతి ఒక దళిత జర్నలిస్టు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు దళిత జర్నలిస్టులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తన సహాయ సహకారాలు ఉంటాయనిఅలాగే దళిత జర్నలిస్టులు అందరూ ఐక్యంగా ఉండి పోరాడి తనసమస్యలనుపరిష్కరించుకోవాలని అన్నారు అలాగే ప్రతి దళిత జర్నలిస్టుపాల్గొనిసభనువిజయవంతం చేయవలసిందిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు హెచ్ కురుమన్న జగ్గల శివరాముడు దళిత విద్యార్థులు పాల్గొన్నారు



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

ఇందిరమ్మ ఇండ్లుకు ముగ్గు వేసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు.

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్లు కులకచర్ల హరిజన వాడలో ఇదిగల్ల ఎల్లమ్మ నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోల్సని భీంరెడ్డి,ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గు వేసి ప్రారంభించినారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్,మార్కెట్ మాజీ చైర్మన్ వెంకటేశం, డైరెక్టర్స్ నాగని ఎల్లయ్య,బిసి టౌన్ అధ్యక్షులు ఐలగారి కృష్ణయ్య,నాగని ఆంజనేయులు,ఇదిగల్ల శ్రీనివాస్,పెంటయ్య,సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.





## జడ్చర్ల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ సన్మానం

జడ్చర్ల, సెప్టెంబర్ 5(ప్రజా గొంతుక)జడ్చర్ల పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ నివాసంలో శుక్రవారం నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. నూతన సభ్యులకు పూలు, శాలువాలతో అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎర్ర శేఖర్ మాట్లాడుతూ విలేకరుల పాత్ర సమాజంలో అత్యంత కీలకమని, ప్రజలకు%-%నాయకులకు మధ్య వారధిగా నిలుస్తారని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పాత్రికేయులు నిరంతరం కృషి చేస్తున్న సేవకులని అభినందించారు.కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శి సుల్తాన్, ఉపాధ్యక్షుడు శేఖర్, జాయింట్ సెక్రటరీ మల్లేష్, కోశాధికారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సవరణల పట్ల హర్షం



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: భారతదేశ ప్రజల శ్రేయస్సు కోరుతూ సిమెంటు, స్టీల్, కొన్ని ఎలక్ట్రానిక్ వస్తువులపై జిఎస్టిని తగ్గిస్తూ, జీవిత ఆరోగ్య భీమా ప్రీమియంపై జీఎస్టీని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల భారతీయ జనతా పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కంద్రపు త్రినాధ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా పార్టీ పిలుపు మేరకు దుమ్ముగూడెం గ్రామంలో ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కంద్రపు త్రినాధ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య బీమాపై జీఎస్టీని రద్దు చేయడం ద్వారా ప్రతి ఒక్కరికి ఆరోగ్య ఆర్థిక భద్రతను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు అయిందని దీనివల్ల దేశంలోని నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. అదేవిధంగా నిత్యవసర వస్తువుల పై అదనపు భారం తగ్గించి నిరుపేద మధ్యతరగతి కుటుంబాలలో ఆనందం చూడాలని దసరా దీపావళి కానుకగా ప్రతి కుటుంబంలో వెలుగులు నింపారని అన్నారు. సిమెంటు స్టీల్ వంటి భవన నిర్మాణ వస్తువులపై జిఎస్టి భారాన్ని తగ్గించి నిరుపేదల సొంతింటి కలలు నెరవేర్చేందుకు మార్గం చూపారని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కాగితాల త్రినాధ్ రెడ్డి , సురేష్ , రుక్మిణి , కుమార్, కుందవరపు పవన్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి కొప్పుల కృష్ణారెడ్డి కొప్పుల మల్లూరు తదితరులు పాల్గొన్నారు